RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 68 పేజీలు: 08 శనివారం23 ఆగస్ట్2025

## కొత్త రేషన్ కార్డులు సిద్ధం

ప్రజా గొంతుక డెస్క్ ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎంతో కాలంగా రేషన్ కార్డుల కోసం వేచి చూస్తున్న లబ్ధిదారులకు గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డుల పంపిణీ ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభించేందుకు తుది కసరత్తు జరుగుతోంది.కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులు జారీ చేసే విధంగా ప్రక్రియ పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే ఈ కార్డులు మండల కార్యాలయాలకు చేరుతున్నాయి. అర్హతే ప్రామాణికంగా కార్డులు పంపిణీ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగా, అర్హత కలిగిన వారు జాబితాల్లో తమ పేరు చెక్ చేసుకునే అవకాశం కల్పించారు.





## వీధి కుక్కలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

### కుక్కలకు వీధుల్లో ఆహారం పెట్టొద్దు

ప్రజా గొంతుక డెస్క్ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన  పై సుప్రీంకోర్టు శుక్రవారం కీలక తీర్పును వెలువరించింది. దిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతాల్లో వీధి కుక్కలను తొలగించాలని వచ్చిన ఆదేశాలను సవరించి, వాటిని స్టెరిలైజేషన్ , వ్యాక్సినేషన్ చేసి తిరిగి అదే ప్రాంతంలో విడిచిపెట్టాలని స్పష్టం చేసింది.సుప్రీంకోర్టు తాజా తీర్పులో వీధి కుక్కలకు బహిరంగ ప్రదేశాల్లో ఆహారం పెట్టకూడదని స్పష్టం చేసింది. బదులుగా, ప్రత్యేక ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించింది. ఆ ప్రదేశాల్లోనే ఆహారం పెట్టాలని, అక్కడ నోటీస్ బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపింది. ఎవరైనా దీనిని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది.

## ఇకపై ప్రతి ఏటా డీఎస్సీ..



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రచరిత్రలో తొలిసారిగా 16,347 పోస్టులతో మెగా డిఎస్సీ ప్రకటించి, విజయవంతంగా నిర్వహించాం.ఇకపై ప్రతిఏటా డీఎస్సీ ప్రకటించి ఖాళీలను భర్తీచేయనున్నట్లు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.



## లైసెన్స్ తీసుకున్న కేబుల్ తప్ప ఏవీ ఉంచొద్దు

ప్రజా గొంతుక డెస్క్లైసెన్స్ కలిగి ఉన్న కేబుళ్లు తప్ప విద్యుత్ స్తంబాలకు మరే కేబుళ్లు ఉంచవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది.జీహెచ్ఎంసీలో కేబుళ్ల తొలగింపుపై ఎయిర్ టెల్ పిటిషన్ పై ఇవాళ జస్టిస్ నగేశ్ భీమపాక మరోసారి విచారణ జరిపిపారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటంపై న్యాయమూర్తి తీవ్రవ్యాఖ్యలు చేశారు. ఇటీవల రామంతాపూర్ లో  శ్రీకృష్ణామి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి కేబుల్ వైర్ నుంచి విద్యుత్ సరఫరా కావడం వల్ల ఐదుగురు మరణించిన ఘటను ఈ సందర్భంగా జడ్జి ప్రస్తావించారు. బర్త్ డే రోజే తండ్రికి తలకొరివి పెట్టిన బాలుడి ఘటనపై ఉద్వేగభరిత వ్యాఖ్యలు చేశారు. కేకు కోయాల్సిన 9 ఏళ్ల బాలుడు తలకొరివి పెట్టడం కలిచివేసిందన్నారు. పసి హృదయం పగిలిపోయింది, అందరం బాధ్యులమేనన్నారు. సమాజం సిగ్గుతో తలదించుకోవాలన్నారు. చలనరహిత చట్టాలతో ప్రజల ప్రాణాలను ఎలా కాపాడగలమని ప్రశ్నించారు.రామాంతపూర్ ఘటన నేపథ్యంలో విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిచింది.

## వాట్సాప్‌లో వాయిస్ మెయిల్

ప్రజా గొంతుక డెస్క్ ఎవరైనా వాట్సాప్ కాల్ చేసినప్పుడు అటువైపు నుంచి సమాధానం రాకపోతే తక్షణ వాయిస్ మెసేజ్ పంపే ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు వాట్సాప్ చర్యలు ప్రారంభించింది. ఇప్పటికే ఇది ఆండ్రాయిడ్ లేటెస్ట్ బీటా వెర్షన్ 2.25.23.21 వాడుతున్న కొంతమంది యూజర్లకు ఇది అందుబాటులో ఉంది. ప్రముఖ టెక్ న్యూస్ పోర్టల్ డబ్ల్యూఏబీటాఇన్ఫో ప్రకారం, ఏదైనా కాల్ అటెండ్ చేయలేకపోతే కాల్స్ స్క్రీన్ కింద భాగంలో రికార్డ్ వాయిస్ మెసేజ్ ఆప్షన్ వస్తుంది. దానిపై ట్యాప్ చేయగానే యూజర్లు తమ వాయిస్ మెసేజ్ రికార్డు చేసి పంపించే వీలుంటుంది.




## ఆన్‌లైన్ గేమ్స్ నిషేధ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

ప్రజా గొంతుక డెస్క్ ఆన్‌లైన్ గేమ్స్‌ని నిషేధిస్తూ పార్లమెంట్ ఆమోదించిన బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టరూపంలోకి వచ్చింది.ఆన్‌లైన్ మనీ గేమింగ్ యాప్‌లన్నిటినీ ఈ చట్టం నిషేధించింది. ఈ మనీ గేమింగ్‌లను ప్రమోట్ చేసిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 1 కోటి వరకు జరిమానా విధించడానికి చట్టం అవకాశం కల్పిస్తోంది.అటువంటి ప్లాట్‌ఫారాల తరఫున ప్రచారం చేసిన వారికి సైతం 2 ఏళ్ల వరకు జైలు శిక్ష, రూ. 50 లక్షల వరకు జరిమానా విధించవచ్చు. ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు, 2025ని రాజ్యసభ గురువారం 26 నిమిషాల్లో ఆమోదించగా అంతకుముందు రోజు లోక్‌సభ కేవలం 7 నిమిషాలలో ఎటువంటి చర్చ లేకుండా ఆమోదించింది.

## ఎన్డీయేలో ఉన్నాం ప్రతిపక్ష అభ్యర్థికి ఎలా మద్దతిస్తాం



ప్రజా గొంతుక డెస్క్ మీడియాతో చంద్రబాబు మాట్లాడారు.“ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశాయి. ఆఅభ్యర్థికే మా మద్దతు ఉంటుంది. తెలుగువాడు అన్నప్పుడు గెలిచే అవకాశం ఉంటేనే అభ్యర్థిని పెట్టాలి. గెలిచే అవకాశం లేకపోయినా అభ్యర్థిని పెట్టి ఇండియా కూటమి రాజకీయం చేస్తోంది. ఎన్డీయేలో ఉన్నప్పుడు ప్రతిపక్ష అభ్యర్థికి ఎలా మద్దతు ఇస్తాం?” అని చంద్రబాబు అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మాటూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాం పంపిణీ

దాతృత్వం చాటిన మాజీ వైస్ యంపిపి ఇల్లెందుల మల్లేశం గౌడ్ప్రజాగొంతుక న్యూస్ /మోటకొండూర్:మోటకొండూర్ మండలంలోని మాటూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులందరికీ ఉచిత స్పోర్ట్స్ యూనిఫాంలను మాజీ వైస్ యంపిపి ఇల్లెందుల మల్లేశం గౌడ్ తన దాతృత్వం చాటిఅందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుగ్యాల లోకేష్ కుమార్ మాట్లాడుతూ పెద్దమనసుతో ముందుకువచ్చి



పాఠశాల విద్యార్థులందరికీ స్పోర్ట్స్ యూనిఫాం సమకూర్చుటకు ఆర్థిక సహకారం అందించిన దాత మోటకొండూర్ మాజీ వైస్ యంపిపి ఇల్లెందుల మల్లేశం గౌడ్ కి పాఠశాల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని సమకూర్చడం శుభపరిణామమని,అలాగే విద్యార్థులు కూడా ఈ వసతులను వినియోగించుకుని చదువు పట్ల మరింత శ్రద్ధ చూపాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో ఏఎపిసి చైర్మన్ సూదగాని బబిత,ఉపాధ్యాయులు నల్లు వెంకటేశ్వర్ రెడ్డి,ఇల్లెందుల నరేందర్ గౌడ్,రేపాల శ్రీదేవి,నీల శ్రీదేవి,మైదం గోవర్ధన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓయూజేఏస్సీ బంధు పిలుపు మేరకు మార్వాడి గో బ్యాక్ తెలంగాణ బచావో

హాలియాలోని మొబైల్ షాపులు స్వచ్ఛందంగా బంద్ (నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్ ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:22 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా పట్టణం కేంద్రంలో ఓయూజేఏస్సీ బంధు పిలుపు మేరకు మార్వాడి గో బ్యాక్ తెలంగాణ బచావో కార్యక్రమంలో పాల్గొన్న సెల్ పాయింట్ వ్యాపారస్తులు స్వచ్ఛందంగా తమ వ్యాపారాలను బందు చేసుకొని బందుకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈరోజు మార్వాడి వ్యాపారాలు చిన్న ఊర్లలో చేసుకోవడం వలన చిరు వ్యాపారస్తులు అలాగే లోకల్ గా ఉన్న వ్యాపారాలు దెబ్బతింటున్నాయని మార్వాడి వారు ఒక్కరు ఒక పట్టణంలో చొరబడి వారు ఒక 10 షాపుల కారణమవుతున్నారని లోకల్ గా ఉన్న వ్యాపారాలు వారి వల్ల దెబ్బతింటున్నాయని రెండో రకం వస్తువులు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని కష్టమర్ను వ్యాపారస్తులను నష్టపరుస్తున్నారని తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని చిరు వ్యాపారస్తులను చిన్న దుకాణాలను ఆదుకోవాల్సిందిగా మాట్లాడుకోవచ్చారు







# అమ్రాబాద్‌లో బిజెపి నాయకుల అరెస్టులు

మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆగ్రహం ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అమ్రాబాద్ మండలంలో బిజెపి నాయకులను పోలీసులు తెల్లవారుజామున 4 గంటలకు అక్రమంగా అరెస్టు చేసిన ఘటనపై తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. అమ్రాబాద్ బిజెపి




మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ "బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సేవ్ తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి హైదరాబాద్ కు వెళ్తున్నామని తెలుసుకొని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పోలీసులు అరెస్టులు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాకాలంలో డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. చిన్న గ్రామాల నుంచి పెద్ద పట్టణాల వరకు మురుగు నీరు రోడ్లపై పొంగిపొర్లుతోంది. రోడ్లు గుంతల మయమై వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నో ప్రమాదాలు, ప్రాణనష్టాలు జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం చూపుతున్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుండా పోలీసులను ఉపయోగించి ప్రజల కోసం పోరాటం చేసే బిజెపి నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. పాత డ్రైనేజ్ వ్యవస్థను ఆధునికరించకపోవడం వల్ల మురుగునీరు ఇళ్ల దగ్గరే నిలిచి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ప్రభుత్వానికి సరైన ప్రణాళిక లేదు, నిధుల విడుదలలో ఆలస్యం చేస్తోంది. ప్రజల హక్కులను అణగదొక్కుతున్న ఈ ప్రభుత్వం రాబోయే స్థానిక ఎన్నికల్లో గుణపాఠం నేర్చుకుంటుంది" అని హెచ్చరించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు గంగిశెట్టి నాగరాజు, నోముల చంద్రయ్య గౌడ్, జబ్బు కృష్ణ యాదవ్, నోముల రాజు గౌడ్, భోగరాజు శంకర్, ఉప్పల పరమేష్, నోముల శంకర్ గౌడ్, కంచర్ల అజయ్, టేకులపల్లి మల్లేష్ యాదవ్ తదితరులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## చిరంజీవి ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తి..

# ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి మెగాస్టార్ చిరంజీవికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాబు మాట్లాడుతూచిరంజీవికి 70వ జన్మదిన శుభాకాంక్షలు,సినిమా, ప్రజా



జీవితంలో మీ అద్భుతమైన ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తినిచ్చింది. దాతృత్వం, అంకితభావంతో మీరు ఇలాగే చాలామంది జీవితాలను స్పృశించడం కొనసాగించాలి. మీకు మంచి ఆరోగ్యం ,ఆనందం కలగాలని రాబోయే ఏళ్ళు మరింత చిరస్మనీయం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

# గోదావరి ఉధృతి కారణంగా

## టీ.జే.ఎం.యు రెండవ మహాసభ వాయిదా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెండవ మహాసభ 23వ తేది శనివారం నాడు భద్రాచలం పట్టణంలో జరగవలసిన మహాసభ అధిక వర్షాలు కారణంగా గోదావరి వరద నీరు పెరిగటంతో చర్ల, వాజేడు, పేరూరు, వెంకటాపురం, పినపాక, కరకగూడెం తదితర ప్రాంతాలనుండి భద్రాచలానికి పూర్తిగా రాకపోకలు నిలిచిపోయిన కారణంచే జిల్లా మహాసభ తాత్కాలికంగా వాయిదా వేయడమైనది కావున టీ.జే.ఎం.యు సభ్యులు



అందరూ గమనించగలరని తదుపరి మీటింగ్ తేది అతిత్వరలో ప్రకటిస్తాను. అని టీ.జే.ఎం.యు వ్యవస్థాపక అధ్యక్షులు ఐ.ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగాతెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ సభ్యులు. జర్నలిస్టు మిత్రులు సహకరించవలసిందిగా కోరుచున్నాము.

## అప్పాయిపల్లి గ్రామం చిన్న వాగు వంతెన పనులు

# పరిశీలించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ

## సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాస్‌రావు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- లింగాల మండల కేంద్రం నుంచి అప్పాయిపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో చిన్న వాగుపై నిర్మాణంలో ఉన్న వంతెన పనులు నిలిచిపోయిన నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాస్‌రావు శనివారం పరిశీలించారు. టిపిసిసి ఉపాధ్యక్షులు,అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఈ పర్యటన జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ, "వంతెన పనులు



పూర్తికాకపోవడం వల్ల అప్పాయిపల్లి, ఎంసి తండా, శ్రీరంగాపురం గ్రామ ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు బస్సులపై రాకపోకలు జరపలేక ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వాగులు ఉధృతంగా ప్రవహించడం పరిస్థితిని మరింత క్లిష్టం చేసింది" అని పేర్కొన్నారు. వంతెన పనులు తక్షణమే పూర్తి చేయాలని ఆర్అండ్‌బీ డిఇ జలంధర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అప్పాయిపల్లి మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్,అచ్చంపేట మార్కెట్ డైరెక్టర్ ముక్తార్, లింగాల పట్టణ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెంచేటి శివ, దారారం మాజీ సర్పంచ్ మూడవత్ శ్రీశైలం, మండల బీసీ సంఘం అధ్యక్షులు రాజల్ యాదవ్, అంబటిపల్లి డిప్యూటీ సర్పంచ్ జనార్ధన్, చెన్నంపల్లి మాజీ సర్పంచ్ రవీందర్, ఎంసి తండా గ్రామ నాయకులు నిరంజన్, సురేష్, యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ లక్ష్మణ్ సాగర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# రవి బాబు జి.హెచ్.ఎం.ను సన్మానం చేసిన టీఎస్ యుటిఎఫ్ నాయకులు

గండీడ్ ఆగస్టు 22 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం వెన్నచేడ్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు పదోన్నతి ద్వారా జిహెచ్ఎం గా బాధ్యతలు తీసుకున్నటువంటి రవి బాబు సార్ గారిని సన్మానం చేసిన గండీడ్ మండల టీఎస్ యుటిఎఫ్ నాయకులు. ఈ కార్యక్రమంలో. మండల అధ్యక్షులు గంట శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, ఉపాధ్యక్షులు గోవిందు, కోశాధికారి కె.వెంకటయ్య, ఇంచార్జి హెడ్ మాస్టర్ మల్లిఖార్జున్,సీనియర్ నాయకులు హనుమంతు, శ్రీనివాస్, ఎం.రమేష్ ,మాలెకాడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# చర్ల మండల రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ చర్ల

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో సత్యనారాయణపురం చర్ల సొసైటీలలో రైతులకు సాగుకు సరిపడ యూరియా ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు. కో కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్ ల అధ్వర్యంలో సత్యనారాయణపురం సొసైటీ కార్యాలయం వద్ద స్థానిక రైతులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ దొడ్డి తాతరావు మాట్లాడుతూ రైతుసోదరులకు అమలుకాని హామీలు ఇచ్చి గద్దెనెక్కి నేడు రైతులకు కనీసం ఎరువులు కూడా అందించకుండా కనీసం ముందుచూపు లేకుండా యూరియా నిల్వలు పెట్టకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ కాంగ్రెస్ పార్టీ పూటకో ప్రకటనలతో రైతులను తీవ్ర గందరగోళంలోకి నెట్టడమే కాకుండా ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూరియా కొరతే లేదంటరూ యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడిన వారు రైతులే కాదని వ్యవసాయ శాఖ మంత్రి అంటున్నారు. ఇకనైనా రైతులను మభ్యపెట్టే మాటలు మానుకొని రైతులకు తక్షణమే యూరియా సరిపడ పంపిణీ చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సోయం రాజారావు. మాజీ ఎంపీపీ గీద కోదండరామయ్య. పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్. సూర్యనారాయణ రాజు. దినసరపు భాస్కర్ రెడ్డి. పంజా రాజు. తడికల బుల్లెబ్బాయి. నియోజకవర్గ యూత్ నాయకులు కాకి అనిల్. మహిళా ఉపాధ్యక్షురాలు కుప్పాల సౌజన్య. ఎస్సీ సెల్అధ్యక్షులు కుంభత్తిని రాము. బిసి సెల్ అధ్యక్షులు గోరెంట్ల వెంకటేశ్వరరావు. ఎస్టీ సెల్ కార్యదర్శి కారం కన్నారావు యూత్ అధ్యక్ష కార్యదర్శులు ఆంబోజి సతీష్. కుప్పాల నిరంజన్. కట్టం కన్నారావు. సాదిక్. గాదంశెట్టి కిషోర్. ఎడ్ల రామదాస్. కోటి శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టము జరిగిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం

# ఆదుకుంటుంది కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శుక్రవారం కార్మిక మైనింగ్ శాఖామంత్రి వివేక్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి కోటపల్లి మండలం దేవులవాడ గ్రామంలో 15 లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్ సెంట్రల్ లైటింగ్ సిస్టంకి కొల్లూరు గ్రామంలో పనుల జాతరలో భాగంగా అంగన్వాడి కేంద్రంకు



భూమి పూజ చేసినారు అనంతరం మంత్రి వివేక్ మాట్లాడుతూకాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన తర్వాత కోటపల్లి మండలంలోని బాబరు చెలుక, రాంపూర్, దేవులవాడ వెంచపల్లి ప్రాంతాల్లో బ్యాక్ వాటర్ తో పంట ప్రతీ సంవత్సరం ఇక్కడ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం కమీషన్ల కోసమే కట్టారని నేను ఎప్పుడో చెప్పడం జరిగిందికేవలం కమీషన్ల కోసమే తుమ్మిదిహెట్టి నుండి ఇక్కడకు ప్రాజెక్టును మార్చడం జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ల కోసం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు పోయిన అసెంబ్లీ సమావేశాల్లో ఇదే విషయాన్ని చెప్పడం జరిగింది ప్రాజెక్టుకు కరకట్టలు కట్టాలని సంబంధిత మంత్రి ని అడగడం జరిగింది. ఏదైతే వరదలను కంట్రోల్ చేసి బ్యాక్ వాటర్ రాకుండా చేస్తామని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హామీ ఇచ్చారు ఇరిగేషన్ శాఖ మంత్రి ని ఇక్కడ జరిగిన వాటిపైన ఒక ఎంక్వయిరీ కమీషన్ వేసి విచారణ జరపాలని కోరతాను. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టం జరిగిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని రైతులు ఎవరూ అధైర్యపడవద్దని ఇప్పటికే మునిగిన పంట పొలాలను గుర్తించి సర్వే చేయాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు



# పోడు రైతులపైఅటవి శాఖ అధికారుల దాడులు .

దాడుల చేసిన ఫారెస్ట్ అధికారులను సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలిప్రజాగొంతుక. మాచారెడ్డి/కామారెడ్డి. ప్రతినిధి కరుణాకర్ కామారెడ్డి జిల్లా మాచారెడ్డి. మండలం . అక్కపూర్. గ్రామంలో అటవీ శాఖ అధికారులు పోడు భూముల రైతుల పై దాడి నిరసనగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మోతిరామ్ నాయక్ కొత్త నరసింహులులిలి మాచారెడ్డి మండల కేంద్రంలో అక్కాపూర్ గ్రామస్తులు చేస్తున్న రాస్తా రోకో లో పాల్గొని వారికి మద్దతు ప్రకటించి మాట్లాడడం జరిగింది భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం ఆధ్వర్యంలో 2007 నుంచి 29 వరకు అక్కాపూర్ గ్రామాల తోటి మాచారెడ్డి ఎల్లంపేట మిగతా గ్రామాలన్నింటిలో పోడు భూముల సమస్యల పరిష్కారం కోసం పోడు రైతులతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టి పట్టాలిచ్చే వరకు ఉద్యమించామన్నారు ఇప్పుడున్న ఫారెస్ట్ అధికారులు దళిత, గిరిజన రైతులపై వారి పంటలపై నిషేధిత గడ్డి మందులు చల్లుతూ ఏ ఆర్ కానిస్టేబుల్ గా ఉన్న ముఖేష్ వారి ఊర్లలో రాళ్లు రప్పలు వేస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వీళ్లపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బాబు రమేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు కొత్త నరసింహులు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పదే పదే నేరాలకు పాల్పడిన వారిపై "గ్యాంగ్ ఫైల్స్" ఓపెన్ చేయాలి





గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్., ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గతం లో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తు లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం జరిగిందిఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్దతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలి. గతం లో నమోదైన పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించి వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ చేస్తే నేరాల నియంత్రణ, ప్రజల తో మంచి సత్సంబంధాలు పెరుగుతాయి. ప్రాపర్టీ కేసులలో రికవరీ శాతం పెరగాలి. ఎవరైతే మరల మరల దొంగతనాలకు పాల్పడడం, నకిలీ విత్తనాలు అక్రమ రవాణా, సరఫరా, రాబరీ, డెకైట్, గంజాయి ఇతర నేరాలకు పాల్పడిన వారిపై గ్యాంగ్ ఫైల్స్ ఓపెన్ చేయాలి అన్నారు.??రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని గంజాయి నియంత్రణ కు ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేయాలి. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా, సేవించడంపై నిఘా, నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిందితులను పట్టుకొని కేసులు నమోదు చేసి జైలు కి పంపాలి. అదేవిదంగా చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు.వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికరులను ఆదేశించారు. విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో ముందుగానే సమావేశాలు ఏర్పాటు చేయాలని, ఎక్కడా శాంతిభద్రతల సమస్య తలెత్తనివ్వొద్దన్నారు. మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదని, ప్రతి మండప నిర్వాహకుల వివరాలు తీసుకోవాలన్నారు. మండపం వద్ద తప్పనిసరిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేయాలని, కీలక ప్రదేశాల్లో పికెట్లు ఏర్పాట్లు చేయాలన్నారు . విగ్రహం ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు నిర్వాహకులదే బాధ్యత అని, నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టినా, ఇతరులకు పంపించినా క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు.రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో 2025 సంవత్సరం లో ఇప్పటి వరకు గంజాయి నియంత్రణ, నిర్మూలనలో భాగంగా గంజాయి అక్రమ రవాణా, సరఫరా ప్రత్యేక నిఘా, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ ఏర్పాటు చేసుకొని గంజాయి నియంత్రణ చేస్తూ పెద్దపల్లి జోన్ పరిధిలో 34 కేసులలో 98 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. 157.102 కిలోల గంజాయి సిజ్, దాని విలువ 7763420/-, మంచిర్యాల జోన్ పరిధిలో 34 కేసులలో 98 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. 34.541 కిలోల గంజాయి సిజ్, దాని విలువ 1669675/- రూపాయలు ఈ కేసు లలో నిందితులను పట్టుకొవడం లో కృషి చేసిన స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, యాంటీ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, అంతర్గం ఎస్ఐ వెంకట్ స్వామి, మంచిర్యాల ఎస్ ఐ తిరుపతి, ఏ ఎస్ఐ -03, హెడ్ కాన్స్టేబుల్ -01, కాన్స్టేబుల్స్ -15 హోం గార్డ్స్ -01 లకు సీపీ గారు క్యాష్ రివార్డ్ అందజేసినారు విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించినచో చర్యలు తప్పవని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ .భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి,గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, కమీషనరేట్ పరిధి ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, సిసి హరీష్ పాల్గొన్నారు.

## డెంగీ జ్వరాలను అరికట్టాలి... రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి







సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్...ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల కమిటీ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్తు అధికారికి మరియు తహసీల్దార్ కి ప్రతినిధి బృందం వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి కె అర్జున్ రావు మాట్లాడుతూ వానాకాలం సీజన్లో దోమలు విపరీతంగా పెరిగిపోయి పారిశుద్ధ్య లోపించి డెంగీ జ్వరాలు వచ్చి ప్రజలు బాధ పడుతున్నారని అనేకమంది గ్రామాలలో అనారోగ్యం పాలవుతున్నారని కనుక జిల్లా అధికారులు మండల అధికారులు వైద్య సిబ్బందిని పంపించి డెంగు మలేరియా టైఫాయిడ్ ఇతర రకాలైనటువంటి జ్వరాలని అరికట్టి ప్రజలను ఆదుకోవాలని చెప్పి డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతాంగానికి ఈ వ్యవసాయ సీజన్లో నానో యూరియా యూరియాను రాష్ట్ర ప్రభుత్వం అధికార వర్గం తక్షణమే అందించకపోవడం వలన రైతాంగం ఇబ్బందులు పడుతున్నారని ఒక యూరియా బస్తా కొంటే మరొక గుళికల ప్యాకెట్ కొనాలని నిబంధన పెట్టి రైతులని ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని షరతులు లేకుండా సకాలంలో యూరియాని సప్లై చేసి పంటలు దిగుబడి రావటానికి ఆలస్యం లేకుండా అందించాలని చెప్పి పార్టీ మండల కార్యదర్శి ఎలదండి బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రతినిధి బృందం తాసిల్దార్ యం పి డి ఓ కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఎస్కే లాల్మియా డివిజన్ నాయకులు పాశం అప్పారావు కొండా వెంకటేశ్వర్లు ఇరుగు పుల్లారావు(ప్రజా గొంతుక న్యూస్(ఆర్ సి) రిపోర్టార్) తదితరులు పాల్గొన్నారు.

## దరువు అంజన్నకు దాశరధి,సినారే అవార్డు ప్రదానం




కుత్బుల్లాపూర్ ఆగస్టు 22 ( ప్రజా గొంతుక )ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం ఆహ్లాదకరంగా జరిగింది.జానపద, సంగీత,విద్య,సాహిత్య, సామాజిక సేవా, రంగాలలో సేవ చేసిన వారిని, అత్యంత ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి దాశరధి కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవాలు, డాక్టర్ సి.నారాయణరెడ్డి జయంతిలను సంయుక్తంగా నిర్వహించిన దాశరధి సినారే ఎక్సలెన్స్ అవార్డు 2025 గాను ప్రజావాగ్గేయ కారులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బాషా సాంస్కృతిక శాఖ సలహాదారులు దరువు అంజన్నకు ప్రధానం చేసారు. ఈ సందర్భంగా ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షురాలు ఇందిర మాట్లాడుతూ.... దరువు అంజన్న తెలంగాణ ఉద్యమంలో అగ్ర భాగాన నిలిచాడని ఎంతో పోరాటపటిమ కనబరిచాడని అదేవిధంగా గత 30 సంవత్సరాలుగా జానపద సాహిత్య, సామాజిక సేవ, విద్య రంగాలలో ఎనలేని ప్రతిభ కనబరుస్తున్నాడని అందుకుగాను ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని ఆమె హర్ష భావం వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షులు విల్సన్ మాట్లాడుతూ... దరువు అంజన్న కళారంగానికి, సామాజిక రంగానికి ఎనలేని కృషి చేస్తున్నారని ఆదరణ లేని కళాకారులకు ఒక దారి చూపిస్తున్నాడని ఆయనకు ఈ అవార్డు లభించడం గర్వంగా ఉందని అన్నారు.ప్రముఖ గాయని ప్రసన్న మాట్లాడుతూ... ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ వారు దాశరధి సినారె 2025 ఎక్సలెన్స్ అవార్డు దరువు అంజన్న లాంటి ప్రజా కళాకారులకు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దరువు అంజన్న మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను ఆదుకుంటుందని వారిలో ఉన్న ప్రతిభను వెలికితీస్తుందని భవిష్యత్తులో మంచి మంచి కార్యక్రమాలు చేపట్టి కళాకారులను ఉత్సాహపరుస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాషా సాంస్కృతిక టూరిజం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తమపై నమ్మకంతో ఇచ్చిన సలహాదారుల బాధ్యతను గురుతర బాధ్యతతో నిర్వహిస్తామని ఆయన అన్నారు.ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ వారు అంజన్న చేస్తున్న సేవలను గుర్తించి దాశరథి కృష్ణమాచార్య డాక్టర్ సి.నారాయణరెడ్డి సంయుక్త అవార్డును ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు ఉంటుంది



ఎంఈఓ వై ప్రభాకర్.....ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలోని ఎం పి యు పి ఎస్ రాయపట్నం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జి. డేవిడ్ రాజు అధ్యక్షతన నోటు పుస్తకాల బహుకరణ కార్యక్రమం జరిగింది. కీర్తిశేషులు గంట సరోజినీ మరియు సత్యం జ్ఞాపకార్థం వారి కుమార్తె గంటా రజిని అల్లుడు రామానంద్ 60 వేలు రూపాయలు విలువచేసే నోటు పుస్తకాలు, పెన్నులు పెన్సిల్ను 100 మంది విద్యార్థులకు బహూకరించడం జరిగినది. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన గౌరవ మండల ఎంఈఓ వై ప్రభాకర్ మాట్లాడుతూ తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు ఉంటుందని, జీవితాన్ని మలుపు తెప్పేది,ప్రపంచాన్ని పరిచయం చేసేది ఆత్మవిశ్వాసాన్ని పరీక్షించేది, సామర్థ్యాన్ని నింపేది, అక్షర జ్ఞానాన్ని కలిగించేదే విద్య అని అన్నారు.ఆ విద్య విద్యార్థులందరూ నేర్చుకుని మంచి పౌరులుగా జీవించాలని, గత 12 సంవత్సరాల నుండి కీర్తిశేషులు గంట సరోజినీ మరియు సత్యం జ్ఞాపకార్థం వారి కుమార్తె గంట రజిని అల్లుడు రామానంద్ అందరి విద్యార్థులకు ప్రతి ఒక్కరికి 12 నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు ఇవ్వడం చాలా అభినందనీయమని తెలిపారు. రాయపట్నం గ్రామ మాజీ సర్పంచ్ గౌరవ హరిబాబు మాట్లాడుతూ హైదరాబాద్ నుండి రాయపట్నం వచ్చి ప్రతి సంవత్సరం విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు ఇవ్వడం వారికి విద్యార్థులపై రాయపట్నం గ్రామం పై ఉన్న ప్రేమే అని దీని ద్వారా విద్యార్థులందరూ చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తు సాధించుకోవాలని తెలిపారు. గంట రజనీ మరియు రామానంద్ విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేసి అజ్ఞానం అనే అంధకార చీకటిని పారద్రోలి విజ్ఞానమనే వెలుగుని ప్రసాదించే మార్గదర్శి ఉపాధ్యాయుడని ఉపాధ్యాయులు తరగతి గదిలో చెప్పినవి శ్రద్ధగా విని నేర్చుకుని జీవితంలో అనుకున్నది సాధించాలని తెలిపారు. మంచిగా చదువుకొని భవిష్యత్తులో స్థిరపడాలని కోరారు.. గౌరవ గంటా రజనీ మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి భవిష్యత్తు ఏర్పరచుకొని జీవితంలో స్థిరపడాలని మరియు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.పాఠశాల హెచ్ఎం జి. డేవిడ్ రాజు మాట్లాడుతూ గంట రజనీకి రామానంద్ కి హరిబాబు కి పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థులందరూ నోటు పుస్తకాలను చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు జి.జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఇది ఒక వరమని గంట రజిని రామానంద్ ది మంచి హృదయమని వారు విద్యకి సేవ చేయడం చాలా అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు టి. అజయ్ కుమార్ జె.విజయ కె అర్జున్ జె.విశ్వనాథం టి .మహేందర్ కుమార్ విద్యార్థులు పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమంలో చివరగా గంటా రజిని ని రామానంద్ ని గౌరవ ఎంఈఓ ఉపాధ్యాయులు అందరూ కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ ప్రణాళిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన మధిర చిలుకూరు, దెందుకూరు గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు పాటిబండ్ల సత్యంబాబు పత్తేపరపు సంగయ్య పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య, పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ, ఆత్మ కమిటీ డైరెక్టర్ అల్లాడి గోపాలరావు పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, బండారు నరసింహారావు బోల్లెద్దు రాజేంద్ర మైలవరపు చక్రి నూర్ మొహమ్మద్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి రహీం ఊట్ల రాంబాబు ఎస్ వి వి నాయుడు తన్నీరు రామకృష్ణ మొదలగు వారు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం23 ఆగస్ట్2025

# నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గా జీవి అరుణ్..

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర నియోజకవర్గం కేంద్రంలో గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇంతవరకు ఇళ్ల స్థలాలు గాని ఇల్లు కానీ లేవని ఈ జర్నలిజనే నమ్ముకొని పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇంతవరకు ఏ ప్రభుత్వం న్యాయం చేయలేదని ఇప్పటికైనా డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క జర్నలిస్టుల సమస్యను పరిష్కరించాలని నూతన ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు యోగేష్, గౌరవ అధ్యక్షు లు నాళ్ళ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పేర్కొనడం జరిగింది. దీర్ఘకాలంగా ఉన్న జర్నలిస్టు సమస్యలను వెంటనే ఈ ప్రజా పాలన ప్రభుత్వం పరిష్కారం చేయాలని అరులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని అర్హులైన వారందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని మధిర జర్నలిస్టులకు ఇంతవరకు ఎలాంటి కార్యాలయం లేదని వెంటనే మధిర ప్రెస్ క్లబ్ కి నూతన కార్యాలయం ఏర్పాటుకు ఈ ప్రభుత్వం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చొరవ తీసుకోవాలని కోరడం జరిగింది. జర్నలిస్టు సంక్షేమానికి కృషి చేస్తామని జర్నలిస్టులందరం ఐక్యంగా కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా పేర్కొనడం జరిగింది. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.






# ఏడుగురుపై కేసు నమోదు

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: అటవీ అభివృద్ధి హరితవనాల పెంపకం కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం అటవీ రేంజ్ పరిధిలోగల పెద్దమీడిసిలేరు రిజర్వు ప్రాజెక్టులో ఈ నెల 19న దేవరపల్లి బీట్'లోని మామిడిగూడెం గ్రామంలో 10 లక్షల రూపాయల విలువ గల నాటిన 15,000 వెదురు మొక్కలను ధ్వంసం చేశారు. అలాగే నాటిన, నాటుటకు సిద్ధంగా ఉన్న రూ. 20,000/- గల 3000 నర్సరీ మొక్కలను పీకేసి పాడు చేశారు. దీంతోపాటుగా ది. 25/06/2021న రూ. 5,45,000/- విలువ గల ప్లాంటేషన్ను పాడు చేశారు. ఈ అంశాలపై ఫారెస్ట్ అధికారులు కేసులు నమోదు చేశారు. అటవీ భూమి పోడు భూమి అంటూ గిరిజనులు స్థానిక గిరిజనేతరుడు మాయలో పడి అటవీ అధికారుల పనులకు అడ్డు తగులుతున్నారు. దీనిపై భద్రాచలం ఐటీడీఏ పిఓ ఆదేశాల మేరకు స్థానిక తాసిల్దార్, ఎండిఓ, సర్వేయర్ భూ సర్వేకి వెళ్లిన వారి విధులకు ఆటంకం కలిగించారు. దీనిపై స్థానిక సీఐ ఎంత వారించినా వినకుండా అటవీ శాఖ వారి అభివృద్ధి పనులను ధ్వంసం చేశారు. దీనిలో భాగంగా స్థానిక మెజిస్ట్రేట్ వారు ఏడుగురికి 14 రోజులపాటు రిమాండ్ విధించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తూ ఫారెస్ట్ శాఖ వారి పనులకు అడ్డు తగులుతూ, మొక్కలను పీకి పారేయడం, పెరిగిన మొక్కలను నరకడం, ప్లాంటేషన్ ధ్వంసం చేయడం వంటి పనులు చట్టరీత్యా నేరమన్నారు. ఈ విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు.



# నూతన బ్రిడ్జి సైడు గోడల నిర్మాణం చేపట్టాలి

సిపిఎం డిమాండ్ వలిగొండ ఆగస్టు 22 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల కేంద్రంలో సాయి నగర్ కాలనీ నుండి మార్కెట్ యార్డ్ చివరి వరకుభీమ లింగం కాల్వ పై నూతన బ్రిడ్జిని ఏర్పాటు చేసి అలాగే కాల్వకు ఇరువైపులా సైడు గోడల నిర్మాణం చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎమ్డి జహంగీర్ డిమాండ్ చేశారు ఆయన శుక్రవారం వలిగొండ పట్టణ కేంద్రంలోని సాయి నగర్ కాలనీ మీదుగా వెళుతున్న భీమలింగం కాల్వ ను పరిశీలించారు నూతన బ్రిడ్జి సైడు గోడలను ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగదని ప్రమాదాలు జరగక ముందే అధికారులు వెంటనే స్పందించాలని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూడా భీమలింగం కాల్వను సాయి నగర్లో పరిశీలించాలని ఆయన అన్నారు అలాగే కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్కకును వెంటనే తొలగించాలని అన్నారు ఈ విషయంలో ఇరిగేషన్ శాఖ అధికారులు తీవ్రమైన నిర్లక్ష్యం కొనసాగిస్తున్నారని ఎన్నిసార్లు ఇరిగేషన్ అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలోసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మార్టూరు బాలరాజు మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కూర శ్రీనివాస్ గర్దాస్ నరసింహ చీర్క శ్రీశైలం కొండూరు సత్తయ్య వేముల లక్ష్మయ్య శీలం ఇందిరా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

శాంతి కమిటీ సమావేశంలో డీఎస్పీ ప్రసన్నకుమార్ ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగస్ట్22) మండలంలో గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ వేడుకలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. వినాయక మండప నిర్వాహకులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని సూచించారు. వేడుకల్లో అన్నీ వర్గాలు, మతాల ప్రజలు పరస్పర సహకారం, సోదర భావంతో వ్యవహరించుకోవాలని సూచించారు. నవరాత్రి వేడుకలకు పోలీసు శాఖ పకడ్బందీ బందోబస్తు చర్యలు చేపడుతుందని ఆయన పేర్కొన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు శాఖ అనుమతి తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్, స్థానిక ఎస్సై శ్రీనివాస్ గౌడ్, ఇరువర్గాల మత పెద్దలు, ఆయా గ్రామాల్లోని మండపాల నిర్వాహకులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత...

పాపన్నపేట్ ఎస్సై శ్రీనివాస్ గౌడ్ప్రజాగొంతుక( పాపన్నపేట ఆగస్టు 22 )పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.వనమహోత్సవంలో భాగంగా శుక్రవారం పోలీస్ స్టేషన్ లో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు.ఏఎస్సై దేవీదాస్, కానిస్టేబుళ్లు శివకుమార్, వసంత్, నానుసింగ్, నర్సింలు, నాగలక్ష్మి, తదితరులున్నారు.



# ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అభయహస్తం

వనపర్తి జిల్లా (ప్రజా గొంతుక ) ఆగస్టు 22 వనపర్తి జిల్లా కేంద్రంలో శ్రీనివాస్ పూర్ 8 వ వార్డులో మరణించిన మండ్ల కురుమయ్య కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి వనపర్తి పట్టణంలోని శ్రీనివాస్ పూర్ 8 వార్డు మండ్ల కురుమయ్య మరణించడం జరిగింది స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్యాయకర్త లక్కాకుల సతీష్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలికల బాలస్వామి గుజ్జుల నరసింహ మండ్ల గోపాల్ పసుల సురేష్ బొంగిని శివ పోలికల చంద్రు దేవల్ రా తిరుమలయ్య పోలికల శేఖర్ నివాళు లర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటాను అని భరోసా ఇవ్వడం జరిగింది





వెంకటాపురం మండలం ఆగస్టు 22 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో గణపతి నవరాత్రి మహోత్సవాల నేపథ్యంలో శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కే. తిరుపతిరావు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని ఉత్సవ కమిటీ బాధ్యులను కోరారు. గణేష్ ఉత్సవాల్లో డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని స్పష్టం చేశారు. నిబంధన ఉత్తర్వులను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్సై కే. తిరుపతిరావు పిలుపునిచ్చారు.



# మేడారం జాతర కొరకు 150 కోట్ల నిధులు మంజూరు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

మేడారం జాతరకు 150 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క కొండా సురేఖ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ.జనవరి మాసంలో ప్రారంభం అయ్యే ఆసియా ఖండంలోనే అత్యంత పెద్ద గిరిజన జాతర అయిన మేడారం.సుమారు రెండు కోట్లకు పైగా హాజరయ్యే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు, ఆటంకాలు లేకుండా జాతరను సంసిద్ధం చేయడానికి భారీగా నిధులు.అడవి తల్లి ఒడిలో ప్రశాంతంగా సేద తీర్చి తల్లులకు మొక్కలు చెల్లించడానికి వివిధ రాష్ట్రాల నుండి తండోప తండాలుగా భక్తులు విచ్చేస్తారు.భక్తులకు ఎటువంటి ఇక్కట్లు లేకుండా మేడారం జాతర ఏర్పాట్లు చేస్తాం.గోవిందరావుపేట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ వద్ద గల ఇందిరమ్మ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ విచ్చేసి మేడారం జాతరకు 150 కోట్ల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క.కొండా సురేఖకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భముగా పాలడుగు వెంకటకృష్ణ మాట్లాడుతూ మేడారం సమ్మక్క - సారలమ్మ తల్లుల జాతరకు మొక్కులు చెల్లించడానికి దేశం నలుమూలల నుండి భారీగా భక్తులు విచేస్తారని, మేడారం జాతర ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర అని, అందుకే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే మేడారం జాతరలో ఇబ్బందులు లేకుండా మరమ్మత్తు పనుల కోసం 150 కోట్ల నిధులు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. మేడారం జాతరను సందర్శించే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసి జనవరిలో జరిగే మేడారం జాతరను విజయవంతం చేస్తాం అని అన్నారు. అలాగే గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వంలో మేడారం జాతరకు నిధుల కొరత ఉండేదని ప్రజా ప్రభుత్వంలో అడవి తల్లుల కోసం అన్ని ఏర్పాట్లు చేయడానికి ముందస్తుగా నిధులు మంజూరు చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్మిక శాఖా జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి,జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్ తో పాటుగా గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,మండల,గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు,యూత్ నాయకులు,మహిళా నాయకులు, కార్యకర్తలు.అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి.

ఎస్సై యుగంధర్ గౌడ్ వలిగొండ ప్రజా గొంతుక మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై యుగంధర్ గౌడ్ అన్నారు ఆయన గురువారం వివిధ రాజకీయ నాయకుల తోటి ప్రజాసంఘాల నాయకులతోటి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రశాంతమైన.వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు గణేష్ ఉత్సవాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసులకు సమాచారం అందించాలన్నారు ఈ సమావేశంలో వివిధ రాజకీయ నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు






# పనుల జాతరను ప్రారంభించిన పంచాయతీ కార్యదర్శి నవీన్

ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగస్టు 22 ) శుక్రవారం రోజు ఎల్లపూర్ గ్రామం లో పనుల జాతరలో భాగంగా హార్టికల్చర్ లో భాగంగా తాడెపు శేఖర్ పొలంలో పెట్టుకున్న కొబ్బరి తోటను పంచాయతీ కార్యదర్శి నవీన్ ప్రారంభించడం జరిగింది. మరియు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను ఏర్పాటు చేసి సీనియర్ ఉపాధి కూలీని ,వికలాంగ కూలిని, మరియు గ్రామపంచాయతీ వర్కర్ ను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్ , ఫీల్డ్ అసిస్టెంట్ , ఉపాధి హామీ కూలీలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా 130 వ రాజ్యాంగ సవరణ బిల్లు



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 130 వ రాజ్యాంగ సవరణ బిల్లు ప్రజాస్వామ్యాన్ని బలహీన పరుస్తూ ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా మారే అవకాశం ఉందని బహుజన సమాజ్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు కొండా ప్రమోద్ అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ ఈ రాజ్యాంగ సవరణ బిల్లును సమర్థించడం లేదని నేరం నిరూపణ కాకుండానే శిక్ష అమలు జరపాలని ఆలోచన సరైంది కాదు అని తెలిపారు. నేర నిరూపణకు ఎటువంటి అవకాశం ఇవ్వకుండా చేయడం సరైనది కాదు అని అన్నారు. పాలక ప్రభుత్వాలు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ఈ బిల్లుని వాడుకునే అవకాశం దుర్వినియోగపరిచే అవకాశం ఎక్కువగా ఉందని ప్రజల విశ్వసిస్తున్నారని అన్నారు. కాబట్టి దేశ ప్రజాస్వామ్యం భారత రాజ్యాంగం ప్రయోజనాల రీత్యా ప్రభుత్వం దీనిని పునరపరిశీలించాలని కోరారు.



# డా.వంగూరి విజయలక్ష్మి ఓయూ డాక్టరేట్ ప్రధానం



(నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్ బీప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు :22 నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన డా.వంగూరి విజయలక్ష్మి ఓయూ మాజీ ఓఎస్డీ ,హెడ్ ప్రొ.తుమ్మ.కృష్ణ రావు పర్యవేక్షణ లో "ప్రస్తుత సందర్భంలో తాత్విక దృక్పథంలో నైతికత, విలువల క్షీణత %-%ఒక తాత్విక విశ్లేషణ" అనే అంశంపై పరిశోధన చేసి, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫిలాసఫికల్ రీసెర్చ్ (ఐ సి పి ఆర్) మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయం పీహెచ్డీ విజయవంతంగా పూర్తిచేశారు.విజయలక్ష్మితండ్రి వంగూరి కోటయ్య మండల రెవెన్యూ అధికారి ( తహసీల్దార్ )గా,తల్లి జయమ్మ "అనాధ వృద్ధాశ్రమం"ను స్థాపించి నడిపారు. ప్రస్తుతం కూడా ఆమె ఎన్నో మంచి సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిష్కల్మషంగా,చురుకుగా నిర్వహిస్తున్నారు.ఈ విధంగా తల్లిదండ్రుల నుండి వచ్చిన విలువలు, సేవా భావన, మరియు తాను చదివిన "సరస్వతి శిశుమందిర్" లో పొందిన మానవీయ బోధనలు ఈ పరిశోధనకు తాను ప్రేరణగా నిలిచాయని డా. విజయలక్ష్మి తెలిపారు. తన పరిశోధనలో విద్య, యువత, వృత్తులు, మతం, రాజకీయాలు రంగాల్లో నైతికత విలువల క్షీణతను విశ్లేషిస్తూ, వాటిని పునర్నిర్మాణం కై అవసరమైన మార్గాలను ఆమె ప్రతిపాదించారు."తాత్విక జ్ఞానం ద్వారా మనం సృష్టిని పరిశీలించినప్పుడు, నైతికత మన జీవనశైలిలో స్వయంగా ఒక భాగంగా మారుతుంది.తాత్వికత అనేది ఒక విభాగం కాదు అది ప్రతి విషయాన్నీ, ఈ సృష్టిని తాత్వికంగా దర్శించే దృక్పథం."అనే తన స్వంత తాత్విక భావన ఈ పరిశోధనకు ప్రాణంగా నిలిచిందని విజయ లక్ష్మి పేర్కొన్నారు.ఈ కృషికి గుర్తింపుగా తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ , ఇస్రో ఛైర్మన్ నారాయణన్ ఓయూ వీసీ ప్రొ.కుమార్ చేతుల మీదుగా 84వ,స్నాతకోత్సవం లో డాక్టరేట్ అందుకోవడం తన జీవితంలో గర్వకారణమని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా, గైడ్ ప్రొ. టి.కృష్ణరావు, తత్వశాస్త్ర హెడ్ డా. చి. వంశీధర్ సమక్షంలో డిగ్రీ స్వీకరించటం సంతోషంగా ఉందన్నారు.



# గట్టుప్పల్ వార్త' 29వ వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):గట్టుప్పల్: ప్రభాతవార్త 22స్థానికంగా వెలువడుతున్న 'గట్టుప్పల్ వార్త' పత్రిక 29వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను చండూర్ సిఐ ఆదిరెడ్డి గారు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రజల స్వరాన్ని అధికారులకు చేరవేయడంలో స్థానిక పత్రికల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో చండూర్ వార్త టౌన్ రిపోర్టర్ గంట శ్రీనివాసులు , చండూర్ రూరల్ రిపోర్టర్ మాధగోని అంజనేయులు, గట్టుప్పల్ వార్త రిపోర్టర్ సిద్ధగోని మహేష్, సల్వోజు రామలింగ చారి, కాటేపాక శంకర్, తదితరులు , పాల్గొన్నారు.

# భీమలింగం ద్వారా చివరి వరకు సాగునీరు అందించాలి




ఎల్లంకి మహేష్ వలిగొండ ప్రజా గొంతుక భీమలింగం కాలువ ద్వారా చివరి వరకు సాగునీరు అందించాలని సిపిఐ పార్టీ వలిగొండ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్ అన్నారు ఆయన శుక్రవారం మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో పర్యటించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేశారు ప్రధానంగా భీమ లింగం కాల్వ గత 30 సంవత్సరాలుగా అనేక సమస్యలతోని పూర్తి కాలేక చివరి వరకు సాగునీరు అందడం లేదని వెంటనే యుద్ధ ప్రతిపాదికన భీమలింగం మరమ్మతులు చేపట్టి షట్టర్లు సీసీ నిర్మాణం చేపట్టి చివరి వరకు సాగునీరు అందించి ఈ ప్రాంత రైతాంగాన్నిఆదుకోవాలని ఆయన అన్నారు.

# పశువుల పాకను ప్రారంభించిన పంచాయతీ కార్యదర్శి అనోయిస్ ఫాతిమా



ప్రజాగొంతుక (మెదక్ ఆగస్టు 22 )శుక్రవారం రోజు మెదక్ మండలం లో ని పాతూర్ గ్రామం లో పనుల జాతరలో భాగంగా ఇప్ప నరసవ్వ పశువుల పాకను పంచాయతీ కార్యదర్శి అనొయిస్ ఫాతిమా ప్రారంభించడం జరిగింది. మరియు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను ఏర్పాటు చేసి వికలాంగ ఉపాధి కూలిని, మరియు గ్రామపంచాయతీ వర్కర్ ను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనోయిస్ ఫాతిమా , ఫీల్డ్ అసిస్టెంట్ , ఉపాధి హామీ కూలీలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.




# సిఐ గా బాధ్యతలు స్వీకరణ

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా తాళ్లూరి వెంకటప్పయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. 2014 తెలంగాణ పోలీస్ బ్యాచ్ సబ్ ఇన్స్పెక్టర్ గా తన ఉద్యోగ ప్రస్తానాన్ని ప్రారంభించిన వెంకటప్పయ్య... గతంలో చర్ల, బూర్గంపాడు, దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ లలో సబ్ ఇన్స్పెక్టర్ విధులు నిర్వహించారు. దుమ్ముగూడెంలో సబ్-ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న సమయంలోనే ఆయనకు ఇన్స్పెక్టర్గా పదోన్నతి లభించింది. శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన వెంకటప్పయ్య దుమ్ముగూడెం లో గతంలో పనిచేసిన అనుభవం ఉందని తన అనుభవంతో దుమ్ముగూడెం మండలంలో నేర నియంత్రణ, ప్రజా భద్రత, సామాజిక సామరస్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# భవిష్యత్ తరాల కోసమే మొక్కలు నాటాలి.

మెదక్ ఎస్పీ డివి శ్రీనివాస రావు ఐపీఎస్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 22)భవిష్యత్తు తరాల సంక్షేమమే వన మహోత్సవ కార్యక్రమ లక్ష్యమని మెదక్ జిల్లా ఎస్పీ . డి. వి.శ్రీనివాసరావు ఐపీఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణంలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించగా, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఎస్పీ గారు మొక్కలు నాటారుఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమంలో జిల్లా పోలీసులు ముందుండాలని, అన్ని పోలీసు స్టేషన్లలో 18000 మొక్కలు నాటాలని ఆదేశించారు. అలాగే సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ఎస్పీ గారు పేర్కొన్నారు. ప్రకృతికి అందం మొక్కలేననీ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీమహేందర్ మరియు మెదక్ డియస్పి. డి. ప్రసన్న కుమార్ మరియు సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్ర బోస్ మరియు ఏఆర్ డియస్పి రంగానాథ్ మరియు డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్ మరియు ఎస్బి ఇన్స్పెక్టర్.ఎస్ సందీప్ రెడ్డి మరియు మెదక్ రూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖరరెడ్డి మరియు ఆర్ఐ లు శ్రీ రామ కృష్ణ శైలందర్ మరియు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# గెజిటెడ్ హెడ్మాస్టర్ గా బెక్కంటి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు గెజిటెడ్ హెడ్ మాస్టర్ గా బెక్కంటి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ప్రభుత్వం గురువారం నిర్వహించిన ప్రమోషన్ లో భాగంగా ఇప్పటి వరకు యఫ్. ఏ. సి. హెడ్మాస్టర్ గా ఉన్న బెక్కంటి అదే స్కూల్ కి గెజిటెడ్ హెడ్ మాస్టర్ గా నియమితులయ్యారు. శుక్రవారం నాడు పదవీ భాధ్యతలు స్వీకరించిన సందర్బంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# గద్వాల నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన...



ఎస్.వి జానకి రామ్ సాగర్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (ప్రజా గొంతుక ):శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన జానకి రామ్ సాగర్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.



# సంతాపూర్లో ఘనంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

నరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి %-% ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి షాద్నగర్ : ప్రజా గొంతుక కేశంపేట మండలం సంతాపూర్ గ్రామ పరిధిలోని శ్రీశ్రీశ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.తరువాత జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ,మాట్లాడుతూ.లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలి. ఇలాంటి పవిత్రమైన సందర్భాలలో పాల్గొనడం ఎంతో ఆనందదాయకం" అని తెలిపారు.కళ్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి ఆశీర్వాదం పొందారు.పాల్గొన్న ప్రముఖులు,సంతాపూర్ మాజీ సర్పంచ్ వరలక్ష్మి ప్రభాకర్ రెడ్డి,పాపిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ల వెంకటేష్, సాజీద్, నరేందర్ రెడ్డి, కొత్తపేట జగన్ రెడ్డి, యాదయ్య గౌడ్, క్రిష్ణ, రజినీకాంత్ గౌడ్ గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నూతన గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణాని కై - భూమి పూజ నిర్వహించిన...

మాజీ సర్పంచ్ శివరామిరెడ్డి,జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 22( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని పాల్వాయి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర 2025 ప్రారంభోత్సవం సందర్భంగా నూతన పంచాయతీ కార్యాలయ నిర్మాణానికై సర్పంచ్ శివరామిరెడ్డి, ఏఈ బషీర్,మాజీ ఎంపిటిసి ఆర్. ఎల్లప్ప కలిసి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఖాజా,వెంకటన్న,కారం గోవింద్,హాజీ బాషా,వడ్డే గోపాల్,కుర్వ అయ్యప్ప,కుర్వ కిష్టన్న తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం23 ఆగస్ట్2025

# మునిగిన పంటలకు పరిహారం చెల్లించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: భారీ వర్షాలు, వరదలతో మునిగిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలం లో తూరుబాక గ్రామపంచాయతీ పరిధిలో సిపిఎం పార్టీ దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో తూరుబాక దగ్గర ఉన్న బ్రిడ్జిని త్వరగా



పూర్తిచేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా తురుబాక దగ్గర ఉన్న బ్రిడ్జిని సందర్శించి మాట్లాడుతూ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అదేవిధంగా వెంకటాపురం చర్ల,దుమ్ముగూడెం,భద్రాచలం వరకు ప్రధాన రహదారి ఇసుక లారీలు తిరగడం వలన ప్రధాన రహదారి పూర్తిగా పాడైందని ఆ రోడ్డు మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో ఇసుకకు విపరీతంగా పరిమిషన్లు ఇచ్చిన ప్రభుత్వం పాడైన రోడ్లను మాత్రం బాగుచేయడానికి నిధులు కేటాయించట్లేదని ప్రభుత్వాన్ని విమర్శించారు, ప్రతి మూడు సంవత్సరాలకోసారి రోడ్లు బాగు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని ఈ సందర్భంగా ఆయన విమర్శించారు, అదేవిధంగా ఈరోజు తూరుబాక రామకృష్ణాపురం బండారు గూడెం గ్రామల పరిధిలో వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు గోదావరి ముంపులో మునిగి సుమారు 70 ఎకరాలు పాడైపోయినటువంటి పత్తి పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి అని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, రైతులందరికీ సబ్సిడీ ద్వారా ఇప్పటికే పంటలు మునిగి ఇబ్బంది పడుతున్న రైతులందరికీ ఎరువులు కట్టలు అందించాలని అన్నారు, దుమ్ముగూడెం మండలంలో ఉన్న ప్రజలు సమస్యలు పరిష్కారం కావడంలేదని మొండిరేగల రోడ్డు వెంటనే మరమ్మత్తులు చేయాలని ఈ రోడ్డు ఆర్లగూడెం సింగవరం పావులూరిపేట. గంగవరం బండారుగూడెం రామకృష్ణాపురం. తూరుబాక అనేక గ్రామాలకు ఈ రహదారి ఉపయోగపడుతుందని ఈ రోడ్డుకి వెంటనే నిధులు కేటాయించాలని ఇంకా అనేక అంతర్గత రోడ్లు లేకపోవడం వలన ప్రజలు ఈ వర్షాకాలంలో నడవడానికి ఇబ్బంది పడుతున్నారని వెంటనే మంజూరు చేయాలని గుర్తు చేశారు, అదేవిధంగా మిషన్ భగీరథ పైప్ లైన్లు ద్వారా ప్రతి గ్రామానికి మంచినీళ్లు సౌకర్యం కల్పించాలని అన్నారు ఈ సమస్యలు పరిష్కరించుకుంటే భవిష్యత్తులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరిక చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాసరావు జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ మర్మం చంద్రయ్య కొర్సా చిలకమ్మ మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శ్రీనుబాబు, బొల్లి సత్యనారాయణ, శాఖ కార్యదర్శి బిల్లా ముత్యాలరావు, మల్లారెడ్డి, బొల్లి సాయిబాబు, పాయం సీతారామయ్య, కుంజా చిన్నబ్బి, సోంది లక్ష్మీపతి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 22( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం వెంకట్రాం నగర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా.. చేపట్టిన పనుల జాతర కార్యక్రమములో భాగంగా 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు



మాట్లాడుతూ.. పల్లెలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ పార్టీతోనే ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలం పూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ సెక్రెటరీ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశానుసారం పనుల జాతరలో భాగంగా వెంకట్రాం నగర్ గ్రామంలో కొత్త గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులుఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మండలం ఎంపీడీవో మరియు ఉన్నతాధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బోయ ఆంజనేయులు, ఎల్లప్ప, నరసింహారెడ్డి, సంఘాల శంకర్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, తిప్పన్న, మదస్వామిలింగన్న %శ్రీ%కృష్ణ శీను రాము శీను తదితరులు పాల్గొన్నారు.

# గంగన్న ను పరామర్శించిన గద్వాల ఎమ్మెల్యే...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (ప్రజా గొంతుక): గద్వాల నియోజకవర్గంలోని గద్వాల మండలం సంగాల గ్రామంలోని మాజీ గద్వాల ఎంపీపీ జయమ్మ నిన్న మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి



ఇంటికి వెళ్లి గంగన్న ను పరామర్శించిన ఆయె ఆత్మ శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించడం జరిగింది.ఎమ్మెల్యే గారి వెంట ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్,మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ జిల్లా సర్పంచులు అధ్యక్షుడు మాజీద్, నాయకులు వాసు, జగదీశ్వర్ రెడ్డి, రాముడు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్‌లో ఎలక్ట్రీషియన్ లేబర్ ఐడి కార్డుల పంపిణీ ప్రారంభం

లేబర్ కార్డు ప్రతి కార్మికుడికి ఉపయోగకరమని ఎలక్ట్రీషియన్ సంఘంశంషాబాద్, ఆగస్టు 23 (ప్రజా గొంతుక):శంషాబాద్ మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న ఎలక్ట్రీషియన్లకు లేబర్ ఐడీ కార్డుల పంపిణీ ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది.ఈ కార్యక్రమాన్ని ఎలక్ట్రీషియన్ సంఘం అధ్యక్షుడు చిన్న గండు భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రతి ఎలక్ట్రీషియన్ లేబర్ కార్డు తప్పనిసరిగా తీసుకోవాలి. భవిష్యత్‌లో కార్మికులకు సంక్షేమ పథకాలు, ప్రయోజనాలు పొందడానికి ఈ కార్డులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి" అన్నారు.కార్యక్రమంలో కోనమొల్ల సంజీవ, కె.బ్రహ్మం, అంకిత, డీ.ఎన్.టి.ఎల్.ఎన్. ఎన్జీవో రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్, కొల్లూరు హరికృష్ణ, ప్లేబోటమీ, శంషాబాద్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలో రెండో విడత పనుల జాతర

గొల్లపల్లి మండలం ఆగస్టు 22 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండలం లోని పలు గ్రామాల్లోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన కార్యక్రమాన్ని శుక్రవారం రెండవ విడత" పనుల జాతర" కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అధికారి డి ఆర్ డి ఓ రఘువరన్ మాట్లాడుతూ మండలంలోని 27 గ్రామ పంచాయతీలలో బర్రెల షెడ్, గొర్రెల షెడ్, పౌల్ట్రీ షెడ్, ఇంకుడు గుంతలు,




చెక్ డ్యామ్, గుంతలు మొదలగు పనుల నిర్మాణం పూర్తి అయిన వాటిని ప్రారంభించం అన్నారు. కొత్త గా నిర్మాణం చేపట్టే వాటికి భూమి పూజ చేసి తర్వాత గ్రామ సభ నిర్వహించి "పనుల జాతర" లో మంజూరీ కాబడిన పనుల వివరాలు అడిగి తెలుపుసుకున్నారు కొత్త గా పనుల మంజూరీ కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా అత్యధిక పని చేసిన వారి నుండి ఒకరికి దివ్యాంగుల ఒకరికి మల్టీ పర్పస్ వర్కర్ ఒకరికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, గొల్లపెల్లి ఎస్.రాం రెడ్డి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి,రఘువరన్ డి ఆర్ డి ఓ జిల్లా, పి.సురేష్ రెడ్డి,మండల పంచాయతీ అధికారి,అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు,శ్రీ వెంకట రమణ, అధికారి,యం.వేణు, ఏపీవో, సాంకేతిక సహాయకులు గోపి రాజేందర్,గంగరాధ, పంచాయతీ కార్యదర్శులు, ఆశా లు , మేట్ లు,అన్ని విభాగాల గ్రామ స్థాయి అధికారులు,లబ్ది దారులు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

# పల్లెల ప్రగతి కోసమే పనుల జాతర

మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 22 )పల్లెల ప్రగతి కోసమే పనుల జాతర కార్యక్రమం ప్రారంభించుకోవడం జరిగిందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుఅన్నారు, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, %శ్రీ%జడ్పీ సీఈఓ ఎల్లయ్య, హౌసింగ్ పీడీ మాణిక్యం, పంచాయతీరాజ్ ఈ.ఈ నరసింహులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి





గ్రామపంచాయతీ భవన సముదాయానికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్ల రూపాయలతో పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నారు.మెదక్ నియోజకవర్గంలో 1. కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవనాలు పూర్తయి ప్రారంభించుకు%శీ% టున్నామని మరియు పనుల జాతర కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్ని గ్రామాల్లో ఒకే రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని . ఇందులో భాగంగా మెదక్ మండలం బాలనగర్ గ్రామంలో పనుల జాతర కార్యక్రమంలో పాలు పంచుకోవడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, 92 వేల తో నిర్మించిన పశువుల పాకను ప్రారంభించుకున్నామని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో అత్యధిక పని దినాలు చేసిన ఉత్తమ వారికి శాలువాలతో సన్మానించుకోవడం జరిగిందన్నారు.ఈ ఆర్థిక సంవత్సరం మెదక్ నియోజకవర్గంలో ఉపాధి హామీ నిధులతో 80 లక్షల రూపాయల వ్యయంతో 04 గ్రామపంచాయతీ భవనాలు మంజూరయ్యాయని, 96 లక్షల రూపాయల వ్యయంతో 8 అంగన్వాడి సెంటర్స్ , పశువుల పాక మేకలు షెడ్ పౌల్ట్రీ ఫారాలు, హార్టికల్చర్ సోప్ ఫిట్స్, కమ్యూనిటీ , శానిటరీ కాంప్లెక్స్, కిచెన్ షేడ్స్ నిర్మించుకోనున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధిని సాధించడం, నిరుపేద కూలీలకు జీవనోపాధి అవకాశాలు కల్పించడం, వివిధ శాఖల మధ్య సమన్వయంతో పనులు చేపట్టడం. దీని ప్రధాన ఉద్దేశంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మరణించిన ఎఎస్ఐ కుటుంబ సభ్యులకు భద్రత చెక్ అందజేత

పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శుక్రవారం రామకృష్ణపూర్ పోలీస్ స్టేషన్ లో ఎఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ ఎం. వెంకట్ రెడ్డి, ఎ ఎస్ ఐ-70 అనారోగ్యంతో మరణించగా ఆయన భార్య శ్రీలత కి భద్రత ఎక్స్‌గ్రేషియా



8,00,000/- రూపాయల చెక్ ను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తన కార్యాలయం లో వారికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మరణించి ఎ ఎస్ ఐ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ఏఓ శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలు సమగ్రాభివృద్ధి ధ్యేయం

ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుప్రజాగొంతుక( మెదక్ ప్రతినిధి ఆగస్టు 22)శుక్రవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. వార్డులు వారీగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ





మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. మున్సిపాలిటీలో వార్డులు వారిగా ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలను తెలుసుకోవడం జరిగిందని అన్నారు. అన్ని వార్డులలో పౌర సౌకర్యాలను పెంపొందించడం ద్వారా మోడల్ మునిసిపాలిటీగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగా ఉందని ఆ దిశగా ముందుకు పోతున్నామన్నారు.అన్ని వార్డులలో డ్రైనేజీ, సిసి రోడ్లు, తాగునీటి సౌకర్యాలు ఉండేలా చూడాలని ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు ఎస్‌బీఐలో నాలుగు కిలోల బంగారం, కోటి నగదు మాయం క్యాషియర్ రవీందర్‌పై ఆరోపణలు,

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శుక్రవారం చెన్నూరు పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంక్-2లో ఓ క్యాషియర్ చేతివాటం ప్రదర్శించాడనే వార్తలు దుమారం రేపుతున్నా యి. ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడే అలవాటున్న సదరు క్యాషియర్.. ఖాతాదారులకు చెందిన 4 కిలోల బంగారం, రూ.కోటి వరకు నగదు మాయం చేసి పరారయ్యాడని ప్రచారం జరుగుతోంది. బ్యాంకు లావాదేవీలపై ఆడిటింగ్ నిర్వహిస్తున్న బ్యాంకు ఉన్నతాధికారులు.. ఈ ఘటనపై పోలీసులకూ ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో రవీందర్ అనే క్యాషియర్‌పై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గోల్డ్ లోన్ బంగారంతోపాటు నగదు నిల్వల్లో తేడాలను గమనించిన సదరు బ్యాంకు శాఖ మేనేజర్ మనోహర్‌రెడ్డి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో శుక్రవారం ఎస్‌బీఐ బ్యాంక్-2కు చేరుకున్న బ్యాంకు ఉన్నతాధికారులు ఆడిటింగ్ ప్రారంభించారు.సుమారు 330 మంది గోల్డ్‌లోన్ ఖాతాదారులకు చెందిన దాదాపు 4 కిలోల బంగారం, డిపాజిట్లకు సంబంధించిన రూ.కోటి వరకు నగదు తేడా




ఉన్నట్టు ప్రాథమికంగా తేలడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు బ్యాంకుకు చేరుకుని విచారణ ప్రారంభించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న క్యాషియర్ రవీందర్ స్వస్థలం జైపూర్ మండలంలోని శెట్‌పల్లి కాగా రెండ్రోజులుగా అతను విధులకు హాజరు కావడం లేదు. అతని సెల్‌ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ వస్తుండడంతో రవీందర్‌పై అనుమానాలు అధికమవుతున్నాయి. రవీందర్ ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్‌లకు పాల్పడతాడని ప్రాథమిక విచారణలో తేలింది. కాగా, బ్యాంకులో జరుగుతున్న ఆడిటింగ్ శుక్రవారానికి పూర్తవుతుందని, ఆ తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని సీపీ అంబర్ కిశోర్ ఝా విలేకరులకు వెల్లడించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## ఉపాధ్యాయ సంఘాల పోరాటకమిటీ ( యు.ఎస్.పి.సి ఆధ్వర్యంలో జరిగే మహాధర్నా ను విజయవంతం చేద్దాం:



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): ఈ నెల 23వ తేదీన హైదరాబాద్ లో తలపెట్టిన రాష్ట్రస్థాయి మహాధర్నాను విజయవంతం చేయాలని పత్రిక ప్రకటన లో కోరారు. యు ఎస్ పిసిఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సభ్యులు టి ఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం మరియు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని , పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని పిఆర్సి రిపోర్టు ఆమోదించి పి ఆర్ సి ని అమలు చేయాలని పెండింగ్ లో ఉన్న సరెండర్, జిపిఎఫ్, మెడికల్ ,టీఎస్ జి ఎల్ ఐ,బిల్లులను వెంటనే రిలీజ్ చేయాలని, మోడల్ స్కూల్, కస్తూరిభా, యు ఆర్ ఎస్ , గురుకుల ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని దశల వారి ఉద్యమంలో భాగంగా చలో హైదరాబాద్ ఆగస్టు 23 న మహాధర్నా కార్యక్రమం ఇందిరా పార్కు ధర్నా చౌక్ యందు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమం లో మర్రి గూడ మండలం నుండి ఉపాధ్యాయు లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు యు టి ఎఫ్ జిల్లా సాంస్కృతిక కమిటి కన్వీనర్ గిరి యాదయ్య, మండల యు టి ఎఫ్ అధ్యక్షులు నాగవరం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పున్న కృష్ణయ్య, ఉపాధ్యక్షులు ఎస్. వెంకట్ కుమార్, పి.స్వప్న, కోశాధికారి బండారు గోవర్ధన్ తదితరులు కోరారు.

## గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, మౌలిక వసతుల విస్తరణ లక్ష్యంగా పనుల జాతర-కప్పాటి పాండురంగా రెడ్డి



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బాచుపల్లి లో పాండురంగారెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె జాతర రెండవ విడుత కార్యక్రమలో భాగంగా కందుకూరు మండలం బాచుపల్లిలొ ప్రత్యేక అధికారి ఖజా హబీబులద్దీన్,కార్యదర్శి శ్రీనివాస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలసి పాల్గొన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, పనుల జాతరలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 80,000(ఎనబై వెలతో) నిర్మాణం చేసిన పశువుల సెడ్ ను మరియు 25 వేలతో నిర్మించనున్న కంపోస్టు పిట్ నిర్మాణం కొరకు ముగ్గను పోసి ప్రారంభిచిన అనంతరం. పాండురంగా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, పల్లెల్లో మౌలిక వసతుల విస్తరణ లక్ష్యంగా రూ. 2,199 కోట్ల తో పనుల జాతర కార్యక్రమం ద్వారా తెలంగాణ పల్లెల్లో లక్షకు పైగా పనులు లక్యంగా. మార్చి 2026 నాటికి అన్ని పనులను పూర్తి చేసేలా ప్రజా ప్రభుత్వం కార్యచరణ రూపొందించిందన్నారు. ప్రజలకు ఉపాధి కల్పనతో పాటు గ్రామీణాభివృద్ధికి ఈ పనుల జాతర కీలక మైలురాయిగా నిలుస్తుంది.ఇది రాజకీయాలకు అతీతమైన పండుగ. ఈ జాతరలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాల మరుగుదొడ్లు, పశువులు, మేకలు మరియు కోళ్ల షెడ్‌లు, వ్యవసాయ చెరువులు, ఓపెన్ బావులు, నర్సరీలు, తోటలు, నీటి సేకరణ చెరువులు, సిసి రోడ్లు, చేపల చెరువులు, చెక్ డ్యామ్‌ల నిర్మాణంతో సహా విస్తృత శ్రేణి గ్రామీణ పనులను గ్రామీణాభివృద్ధి కోసం ప్రజా ఉద్యమంగా నిర్వహిస్తున్న పలు ప్రాంతాల్లో ప్రత్యేకంగా కార్యక్రమాలను నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది అని అన్నారు. ఈ కార్యక్రమము అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించారు.ఈ కార్యక్రమములో జాతీయ ఉపాది హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మద్దెల రాములు,మాజీ సర్పంచ్ యలాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవులపల్లి క్రిష్ణ, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు వెంకటేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొంతం యుగెందర్ రెడ్డి,అనెగోని నవీన్ గౌడ్,మలగల విజయ్ కుమార్,కాటం దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

## ఆర్.ఎం.పి, పిఎంపీలను ప్రభుత్వం గుర్తించాలి



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ఆర్ఎంపీ పిఎంపీలకు ప్రభుత్వం గుర్తింపు నివ్వాలని, రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గ్రామీణ వైద్యులు నిరసన వ్యక్తం చేశారు. పల్లెల్లో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, రాత్రనకా పగలనకా, ఎండనకా వానఅనక గ్రామీణ ప్రజలకు ప్రాథమిక వైద్యం చేస్తూ, ప్రజలకు బాసటగా ఉంటున్న గ్రామీణ వైద్యులపై టీజీఎంసి వారు చేస్తున్న దాడులను ఖండిస్తూ, ప్రభుత్వపరంగా శిక్షణ ఇస్తూ, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఎంపి వైద్యుల ప్రధాన కార్యదర్శి రొట్టె శ్రీధర్, మండలోజీ శ్రీనివాస్, రొట్టె శ్రీనివాస్, మెడపట్ల మహేష్, చంద్రకంటి రవీందర్, ఎదురుగట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు



## సారూ... బీటి రోడ్డు మంజూరు చేయండి

ఘనపూర్ గేటు నుండి చెల్లాపూర్ మీదుగా కోస్గి వరకు (బీటీ) డబల్ రోడ్డు వేయాలి. ఘనాపూర్ గోప్యి నాయక్ తండా నుండి పెద్దవార్వవల్ మీదుగా రంగారెడ్డి పల్లె వరకు బీటీ రోడ్డు వేయాలి. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేసిన పిఎస్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి పరిగి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బీటి రోడ్డు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ ఘనపూర్ గేట్ నుండి పెద్దవార్వల్ చిన్న వార్వల్ నుండి రాకపోకలకు ప్రయాణికులు 24 గంటలు ప్రయాణిస్తున్నారు. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బీటీ రోడ్డు వెయ్యాలని అన్నారు. అదేవిధంగా ఘనపూర్ గేటు నుండి చెల్లాపూర్ మీదుగా గుండాల,దాదాపూర్ నుండి కోస్గి వరకు దాంబర్ రోడ్డు డబల్ రోడ్డు వేయాలని సూచించారు. వచ్చే నిధులు నుంచి ఈ రోడ్డుకు సాంక్షన్ చేయాలని ఎమ్మెల్యేని కోరడం జరిగింది. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని ఈ రోడ్డు వెడల్పు అయితే ప్రయాణం ఈజీగా అవుతుందని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరికృష్ణ,సత్యనారాయణ,వినోద్, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు

## గుత్తి కోయ తెగకు సోలార్ స్ట్రీట్ లైట్లు పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 22/ కొత్తగూడెం: తెలంగాణ: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని పాలవాగు, గడ్డిగుట్ట, జగ్గారం మరియు మర్రిగూడెం గ్రామాలకు సోలార్ ఎల్ఈడీ స్ట్రీట్ లైట్లను పంపిణీ చేసింది. ఈ గ్రామాలలో నివసిస్తున్న గుత్తి కోయ తెగ ప్రజలకు ఈ సహాయం అందించబడింది. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ (ప్రాజెక్టులు %ఱ% ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అందించిన సోలార్ స్ట్రీట్ లైట్లను వాటి అవసరం ఉన్న చోట అమర్చుకుని వినియోగించుకోవాలని కోరారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడంలో సింగరేణి ముందంజలో ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. కొత్తగూడెం ఏరియా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి మేరకు, సంస్థ ఛైర్మన్ %ఱ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు తెలిపారు. డైరెక్టర్ వెంకటేశ్వర్లు సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నాలుగు గ్రామాలకు లైట్లను పంపిణీ చేయడంలో ప్రత్యేక చొరవ చూపిన 2 టౌన్ సీఐ డి. ప్రతాప్ కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మొత్తంగా 12 సోలార్ ఎల్ఈడీ స్ట్రీట్ లైట్లు ఈ పంపిణీలో భాగంగా అందించబడ్డాయి. ఈ కార్యక్రమం అనంతరం డైరెక్టర్ వెంకటేశ్వర్లు నూతనంగా అనుమతులు లభించిన వీకే కోల్ మైన్ సైట్ను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియాకు చెందిన ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ. రజాక్, ఎస్ఓ2 జీఎం జి.వి. కోటిరెడ్డి, ఏజీఎం (ఫైనాన్స్) కె. హన సుమలత, డీజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఇతర అధికారులు, సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మాజీ కార్పొరేటర్ రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22 రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 39వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మదారి రమేష్ జన్మదినోత్సవం సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి బి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జన్మదినోత్సవం సందర్భంగా రమేష్ తన అభిమాన నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా కొత్త కారును ప్రారంభింపజేసి, ఆమె చేతుల మీదుగా టెస్ట్ డ్రైవ్ చేయించడం విశేషం. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సీను నాయక్, సామ మహేందర్ రెడ్డి, పల్లె జంగయ్య, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సోషల్ మీడియా బృందం సభ్యులు సిలివెరీ సాంబశివ, వాసు బాబు, ప్రభాకర్, ఆదిల్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## సబితమ్మ చైతన్యము భరోసానిచ్చే.. వీడియో ఆడియోను ప్రారంభించిన మాజీ మంత్రి



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము ప్రజలకు కనులవిందు చేసే ఉత్తేజపరిచే స్వరాలు బిఆర్ఎస్ క్యాడర్ ను చైతన్యము మరియు భరోసానిచ్చే వీడియో, ఆడియోను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గము పరిధి జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రముఖ పాత్రికేయులు ఎన్ అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, సీనియర్ నాయకులు వెంకటరాజి రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ సౌజన్యంతో మహేశ్వరం నియోజకవర్గంలో కార్యకర్తలకు భరోసా నిచ్చే విధంగా, సబితమ్మ ఒక దేవత లాగా మహేశ్వరం నియోజకవర్గానికి చేసిన సేవలను కొనియాడుతూ ప్రముఖ గాయకురాలు. ప్రభ పాడిన మహేశ్వరం గడ్డమీద సబితమ్మ అంటూ మొదలైన మధురమైన గానము యొక్క ఆడియో వీడియోను నియోజవర్గం కార్యకర్తలు నాయకులు నడుమ కరతాళ ధ్వనుల మధ్య సాదరంగా లాంచ్ చేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి ఈ యొక్క ఆడియో వీడియో యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు, అదేవిధంగా మ్యూజిక్ డైరెక్టర్ వేణుని సింగర్ ప్రభ ని శాలువా, మెమొంటతో ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నాయకులు రాష్ట్ర నాయకులు డివిజన్ నాయకులు కార్పొరేషన్ నాయకులు మున్సిపాలిటీ నాయకులు మండల నాయకులు అభిమానులు కార్యకర్తలు మహిళా నాయకులు సోషల్ మీడియా వింగ్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మాజీ మంత్రిని కలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి నూతన కమిటీ సభ్యులు

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని కలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 36వ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పడిన లక్ష్మీనరసింహస్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అసోసియేషన్ భవిష్యత్ ప్రణాళికలు, కాలనీలో అభివృద్ధి అవసరాలు గురించి ఎమ్మెల్యే తో చర్చించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పన్నాల తులసి రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు పాలమూరు రాజు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కొత్త రాజేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు పగిళ్ల వెంకటేష్, కోశాధికారి బైకారులు మురళీధర్ రెడ్డి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం23 ఆగస్ట్2025

# మీడియా సమావేశంలో కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడిన ముఖ్యాంశాలు

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



నిజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ముఖ్యంగా ఖాసిం రజ్వీ దుర్మార్గాలు, దురాగతాలు, అత్యాచారాలను ప్రజలకు తెలియజేస్తూ, తన ఇంట్లో ఉన్నటువంటి వస్తువులను కూడా అమ్మి, తన పాత్రికేయ ధర్మాన్ని నిర్వర్తిస్తూ, తెలంగాణ విముక్తి కోసం నిజాంకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భాగస్వామ్యమైన ఏకైక పాత్రికేయుడు షోయబుల్లాఖాన్ వర్ధంతి ఈ రోజు.ఇమ్రోజ్ పత్రిక ద్వారా ప్రజలను చైతన్యవంతం చేశారు. చేశారు.అనేకసార్లు ఖాసిం రజ్వీ అనుచరులు, రజాకార్లు బెదిరింపులు చేసినప్పటికీ, తన ప్రాణాలను లెక్కచేయకుండా తన కలం ద్వారా పోరాటం చేసి, పాత్రికేయ సమాజానికి మార్గనిర్దేశం చేశారు.ఆయన వర్ధంతి సందర్భంగా బిజెపి తరఫున, అలాగే తెలంగాణ ప్రజల తరఫున ఘన నివాళులు అర్పిస్తున్నాం.అలాంటి మహనీయుల త్యాగఫలితం, సర్దార్ వల్లభాష్ పటేల్ గారి చొరవ ఫలితంగా, హైదరాబాద్ నిజాం రాజ్యం భారతదేశంలో విలీనమైంది.బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, కేంద్ర ప్రభుత్వం తరఫున తెలంగాణ లిబరేషన్ డే (సెప్టెంబర్ 17)ను ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ సంవత్సరం కూడా సెప్టెంబర్ 17 నాడు తెలంగాణ లిబరేషన్ డేను కేంద్ర ప్రభుత్వం తరఫున ఘనంగా నిర్వహిస్తాం.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ అభివృద్ధిపై చేసిన మాటలు కోటలు దాటినా, హైదరాబాద్‌లోని ఏ గల్లీలోనైనా వారు చేసిన పనులు నామమాత్రమే ఉన్నాయి.దేశంలోనే వీధిలైట్లు వెలగనటువంటి నగరం అయిన హైదరాబాద్‌లో, ప్రధాన రహదారుల్లో కూడా వీధిలైట్లు వెలగడం లేదు.గతంలో బిజెపి తరఫున కార్పొరేటర్లు వీధిలైట్ల కోసం ధర్నా చేసినప్పటికీ, ప్రతి మున్సిపల్ డివిజన్‌కు 50 లైట్లు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ 50 లైట్లు కూడా ఎక్కడ ఇవ్వలేదు.హైదరాబాద్ నగరం అనేక సమస్యలతో విలవిలలాడుతోంది, నగరం అనాథగా మారిపోయింది.హైదరాబాద్ అనేది కేవలం హైటెక్ సిటీ, మాదాపూర్, కొండాపూర్ మాత్రమే కాదు. మల్టీస్టోర్ బిల్డింగులు, పెద్దపెద్ద కాంప్లెక్సులు ఉన్న ప్రాంతాల్లోనే ఆదాయాన్ని ఖర్చుపెట్టడం సరికాదు. ఈ కారణంగా, హైదరాబాద్‌లోని మధ్యతరగతి మరియు పేద ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతోంది.కనీస రోడ్ల సదుపాయం, డ్రైనేజీ వ్యవస్థ, డ్రైనేజీ లేని ప్రాంతాలకు మంచినీటి సరఫరా, పార్కులను రక్షించడం, వరదనీటి పైపులైన్లను క్లీన్ చేయడం వంటి పనులు చేయకుండా, సమస్యలను పరిష్కరించలేకపోవడం దౌర్భాగ్యమైన పరిస్థితి హైదరాబాద్‌లో ఏర్పడింది.అనేక రోజులుగా వీటి పరిష్కారం కోసం బిజెపి డిమాండ్ చేస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్ఎంసీ సమావేశాలు తూతూమంత్రంగా నిర్వహిస్తోంది. ప్రజాసమస్యలపై జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడేందుకు బిజెపి కార్పొరేటర్లకు మైకు ఇవ్వడం లేదు. ప్రజల ఇబ్బందుల గురించి ప్రభుత్వం కచ్చితమైన పరిష్కారం చూపడం లేదు.గతంలో కేసీఆర్ "విశ్వనగరం చేస్తానని" చెప్పాడు. దానికంటే ఎక్కువ చేస్తామని రేవంత్ రెడ్డి వాగ్దానం చేశారు.హైదరాబాద్ నగర ఇమేజ్‌ను నిలుపుకోవాలి. కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి.జీహెచ్ఎంసీ, మెట్రో వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌లు ప్రధాన విభాగాలు. ఈ విభాగాలకు కనీస నిధుల కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది.కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం వల్ల ధర్నాలు చేస్తున్నారు. అభివృద్ధి పనులకు జీహెచ్ఎంసీ టెండర్లు వేయడం కూడా ముందుకు రాలేదు. టెండర్ల పాల్గొని పని చేస్తే డబ్బులు ఎప్పుడొస్తాయో కూడా తెలియదు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వంలో దుస్థితి.డెవలప్డ్ సిటీ అని చెప్పుకుంటారు. జూబ్లీహిల్స్ వంటి ప్రాంతాల్లో వర్షం పడితే మోకాళ్ల లోతు నీరు రోడ్లపై నిలుస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ వ్యవహారాల మంత్రిగా ఉన్నారు.మేం ప్రజా సమస్యలపై మేం మాట్లాడితే కాంగ్రెస్ మంత్రులు మమ్మల్ని విమర్శిస్తున్నారు. విమర్శలు మాత్రమే చేస్తూ.. తమ పని అయిపోయిందని భావిస్తున్నారు.తెలంగాణ ప్రజలకు, హైదరాబాద్‌కు పౌర సరఫరాలను మెరుగుపరిచే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం వహించాలి.గ్రేటర్ హైదరాబాద్‌లోని ప్రజా సమస్యలు, నగర అభివృద్ధి అంశాలపై బిజెపి ఆధ్వర్యంలో సచివాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపడితే, రాష్ట్ర ప్రభుత్వానికి ఉలిక్కిపాటు, భయం ఎందుకు? బిజెపి నాయకులను అరెస్టులు, హౌస్ అరెస్టులు చేయడాన్ని ఖండిస్తున్నాం.బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు గారిని, మాజీ శాసనసభ్యులను, బిజెపి కార్పొరేటర్లను ఎక్కడికక్కడ అరెస్టులు చేసి అణచివేసే ప్రయత్నం చేయడం దుర్మార్గం.హైదరాబాద్ లో మెజారిటీ ప్రజలు బిజెపికి అండగా ఉన్నారు. ప్రజా సమస్యలను, కష్టాలను లేవనెత్తుతూ, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే బాధ్యతగా బిజెపి నిలుస్తోంది.మేం జైలుకెళ్లేందుకైనా సిద్ధంగా ఉన్నాం. కాని హైదరాబాద్ లో మౌలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం.హైదరాబాద్ లో ఒకటి మాత్రం రాష్ట్ర ప్రభుత్వం బాగా చేస్తోంది. అదే అక్రమంగా భూముల వ్యాపారం. మూడు పువ్వులు ఆరుకాయలు అన్నట్లు కొనసాగుతోంది.గతంలో కేసీఆర్ ప్రభుత్వంలోని నాయకులు, ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు హోల్ సేల్ గా, ఎవరి కోటాలు వారికన్నట్లు అక్రమంగా భూముల వ్యాపారం చేస్తున్నారు.హైదరాబాద్ లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల కోసం పోరాటం చేస్తాం.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1969లో చివరి దశ ఉద్యమంలో 40 రోజుల పాటు జరిగిన సకలజనుల సమ్మెలో ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులు కీలకపాత్ర పోషించారు. అన్ని వర్గాల ప్రజలు జేపీసీ గా ఏర్పడి పోరాటం చేశారు.తెలంగాణ భవిష్యత్తు కోసం, తమ పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందని భావించి ప్రజలు పోరాటం చేసి ఉద్యమించారు.1969 ఉద్యమంలో 369 మంది విద్యార్థులపై పోలీసులు, తెలంగాణ బిడ్డలను ఏ రాజకీయ సంబంధం లేకుండా 'జై తెలంగాణ' అన్న పాపానికి 369 విద్యార్థులను కాల్చిచంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది.తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారం అనేది ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నచందంగా ఉంది.కాంగ్రెస్ 2023లో అభయహస్తం మేనిఫెస్టో ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ పెండింగు డీఏలన్నింటినీ తక్షణమే చెల్లిస్తామని హామీ ఇచ్చింది.గతంలో ఉన్నటువంటి డీఏలకు అదనపు డీఏలు పెండింగులో చేరాయి, కానీ పెండింగ్ డీఏలు చెల్లించలేదు.కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం ఉద్యోగులకు సంబంధించిన కరువు భత్యాలను చెల్లిస్తోంది. మరోవైపు తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను మాత్రం రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడం లేదు.గత కేసీఆర్ ప్రభుత్వం పీఆర్సీ రిపోర్టులో ఆలస్యం చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ హయాంలోనూ అదే పరిస్థితి కొనసాగుతోంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కొత్త పీఆర్సీని ప్రకటించి 6 నెలలలోపు సిఫార్సులను అన్నీ అమలు చేస్తామని హామీ ఇచ్చింది.ఉద్యోగుల కాంట్రిబ్యూషన్‌తో అన్ని రకాల జబ్బులకు అన్ని ఆసుపత్రుల్లో వైద్యం అందించేవిధంగా ఉద్యోగస్తులకు హెల్త్ కార్డులు ఇస్తామని చెప్పారు.ప్రస్తుతం ఉన్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ విధానం అమలు చేస్తామన్నారు.సప్లిమెంటరీ బిల్లులన్నింటినీ 15 పనిదినాల్లో చెల్లిస్తామని చెప్పారు. అయితే ఇంకా కాంగ్రెస్ పార్టీకి 15 పనిదినాలు కాలేదేమో.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మూడు పీఆర్సీలు చెల్లించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, మరో మూడు పీఆర్సీలు పెరిగి 6 అయ్యాయి. అందులో ఒక కరువుభత్యం చెల్లిస్తామని చెప్పారు. అది కూడా 28వ వాయిదాల్లో చెల్లిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అయితే కాంగ్రెస్ హయాంలో వాయిదాలతో చెల్లిస్తే, పూర్తి చేయడం కష్టమే.గతంలో 2023లో అమలు కావాల్సిన కొత్త పీఆర్సీ ఇప్పటికీ అమలు కాలేదు. అసలు వేతన సవరణ సంఘం ఉందా లేదా అనేది కూడా తెలియదు.మెడికల్ రీయింబర్స్‌మెంట్ స్కీమ్ అమల్లో ఉండేది. గత కేసీఆర్ ప్రభుత్వం క్యాష్‌లెస్ హెల్త్ స్కీమ్ ప్రవేశపెట్టింది. కానీ అది కూడా క్యాష్ లెస్ గానే మిగిలిపోయింది.కాంగ్రెస్ పాలనలో రిటైర్డ్ ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా మారిపోయింది.పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్, గ్రాట్యుటీ, కమ్యూటేషన్, జనరల్ ప్రావిడెంట్ ఫండ్ సకాలంలో చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది.ఉద్యోగులు దాచుకున్న డబ్బును కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీపీఎఫ్ మొత్తాలను విత్‌డ్రాపై మారిటోరియం విధించడం దారుణం.63 దీర్ఘకాలిక పెండిగ్ సమస్యలపై 200 ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు జేపీసీగా ఏర్పడి, వారి హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అయినా, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు వేలకోట్ల బకాయిలను చెల్లించడం లేదు.ఈ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు చేస్తున్న పోరాటానికి బిజెపి తెలంగాణ రాష్ట్రశాఖ పూర్తి మద్దతు ప్రకటిస్తోంది.సెప్టెంబరు 1వ తేదీ నుంచి ప్రారంభమయ్యే తెలంగాణ ఉద్యోగ సంఘాల ఉద్యమానికి బిజెపి అన్ని రకాలుగా పూర్తి మద్దతు ప్రకటిస్తోంది.ఇప్పటికైనా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం భేషరతుగా, కాంగ్రెస్ పార్టీ అభయహస్తంలో ఇచ్చిన హామీల మేరకు, ఉద్యోగస్తుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం.రూ. 2,650 విలువ గల యూరియా బస్తాను కేంద్ర ప్రభుత్వం రూ. 266 సబ్సిడీ ధరలో రైతులకు అందజేస్తోంది. అయితే, అటువంటి బస్తాను రైతులు అధిక ధరలకు, రూ. 400కి కొనాల్సి వస్తోంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిశ్శబ్దంగా ఉంది? దీని వెనుక అసలు కుట్ర ఎవరిది? రాష్ట్ర ప్రభుత్వం దీనికి సమాధానం ఇవ్వాలి.తెలంగాణకు కేంద్రం పంపుతున్న యూరియా ఎలా పక్కదారి పడుతోంది? ఎలా బ్లాక్ మార్కెట్‌లోకి వెళ్తోంది? రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి.ఇప్పటికే తెలంగాణలో 2.04 లక్షల టన్నుల యూరియా ఖరీఫ్ సీజన్ కోసం ఓపెనింగ్ స్టాక్‌గా ఉంది. అయితే ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో విత్తనాలు కూడా వేయకపోయినా, రాష్ట్ర ప్రభుత్వం.... కేంద్రం యూరియాను సరఫరా చేయడం లేదని ప్రకటించి భయానక వాతావరణాన్ని సృష్టించింది.ఇతర దేశాల్లో ఎరువుల ధరలు మూడు రెట్లు పెరిగినప్పటికీ, గత 11 సంవత్సరాలుగా ఎరువుల ధర ఎంత పెరిగినా కేంద్ర ప్రభుత్వం రైతులపై భారం పడకుండా, మేలు చేసే విధంగా సబ్సిడీతో రూ. 265కే బస్తాను అందజేస్తోంది.తెలంగాణ రాష్ట్రానికి సుమారు 80,000 కోట్ల రూపాయల సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం భరించింది.మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, బ్లాక్ మార్కెట్ ను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకుని వేపపూత పూసిన యూరియాను సరఫరా చేస్తోంది.ప్రపంచవ్యాప్తంగా సమస్యలున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు యూరియా పంపిణీ చేసింది.కరోనా లాక్‌డౌన్ సమయంలో కూడా రైతులకు ఎరువుల సరఫరా నిలిపివేయలేదు. రష్యా%-%ఇజ్రాయిల్ యుద్ధ సమయంలో కూడా ఎరువుల సరఫరా తగ్గించలేదు. మోదీ ప్రభుత్వం దౌత్య విధానం ద్వారా ఎక్కడా యూరియా కొరత జరగకుండా చూసింది.రాష్ట్ర ప్రభుత్వం యూరియా విషయంలో కృత్రిమ కొరతను ప్రోత్సహించడం సరికాదు. ఒక్క బస్తా కూడా అధిక ధరలకు అమ్మకుండా చూడాలి. బ్లాక్ మార్కెట్ ను అరికట్టడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి.యూరియా విషయంలో కేంద్రాన్ని బద్నాం చేసే దురుద్దేశాన్ని మానుకొని, రైతులకు యూరియాను సక్రమంగా అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేస్తున్నాం.

## ఇంకుడు గుంతలకు ప్రాధాన్యం ఇవ్వండి: కేఎల్ఆర్

ప్రభుత్వ బడుల్లో మరుగుదొడ్ల నిర్మాణం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ....వర్షాకాలంలో పడుతున్న ప్రతీ నీటిబొట్టును ఒడిసి పట్టినప్పుడే భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి ఉండదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఇవాళ్టి నుంచి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పనుల జాతర – 2025లో ఇంకుడు గుంతలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలను కోరారు కేఎల్ఆర్.నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో మరుగుదొడ్లు సహా మౌలిక సదుపాయాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను కిచ్చెన్న కోరారు.పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. 2199 కోట్ల రూపాయల లక్ష పనులకు పైగా శ్రీకారం.పనుల జాతరతో.. ప్రజలకు ఉపాధి కల్పన, గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తోందని లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జలసంరక్షణ, వ్యవసాయాభివృద్ధి, జీవన ప్రమాణాలు పెరుగుదల, గ్రామీణ రోడ్లు, కమ్యూనిటీ టాయిలెట్స్ సహా వివిధ పనుల జాబితాను పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని... అందుకు కాంగ్రెస్ శ్రేణులు సహకరించాలని కేఎల్ఆర్ కోరారు.



## భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రులు

నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి టూ టౌన్ సీఐ ప్రతాప్ ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 22/, రామవరం: రాబోయే గణేష్ చతుర్థి పండుగను పురస్కరించుకుని, భక్తులు మరియు గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ నిబంధనలను తప్పక పాటించాలని కొత్తగూడెం టూ టౌన్ సీఐ ప్రతాప్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన తమ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి పలు ముఖ్యమైన సూచనలు చేశారు.నిర్వాహకులు పాటించాల్సిన ముఖ్య నియమాలు:గణేష్ మండపాలు ఏర్పాటు చేయాలనుకునే నిర్వాహకులు తప్పనిసరిగా ముందుగా పోలీసుల అనుమతి పొందాలి. తెలంగాణ పోలీస్ శాఖకు చెందిన %జూశీశ్రీఱషవజూశీత్మీఱశ్రీ.ంజూశీశ్రీఱషవ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలి. ఇందులో విగ్రహం ఎత్తు, మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం వంటి వివరాలు అందించాలి. మండపాలను ప్రజల రాకపోకలకు, ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలి. విద్యుత్ కనెక్షన్ కోసం విద్యుత్ శాఖ అనుమతి తీసుకోవడంతో పాటు, షార్ట్ సర్క్యూట్‌లు జరగకుండా నాణ్యమైన వైరును ఉపయోగించాలి. మండపం వద్ద బాధ్యత వహించే వారి పేర్లు, ఫోన్ నంబర్లతో కూడిన ఫ్లెక్సీలను ప్రదర్శించాలి.వృద్ధులు, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా తక్కువ శబ్ద కాలుష్యం ఉండేలా స్పీకర్లను ఏర్పాటు చేయాలి. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రాత్రి 10 గంటల తర్వాత స్పీకర్లు వాడకూడదు. డీజేలకు అనుమతి లేదు. అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ముందు జాగ్రత్తగా రెండు బకెట్ల నీళ్లు, ఇసుక సిద్ధంగా ఉంచుకోవాలి. మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండేలా చూసుకోవాలి. మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు చేయడం, ఇతర మతాలను కించపరిచే ప్రసంగాలు లేదా పాటలు వినిపించడంపై పూర్తి నిషేధం ఉంది.అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులు లేదా వస్తువులను గమనిస్తే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సీఐ ప్రతాప్ సూచించారు.ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ఐ కిషోర్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలంతా శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని సీఐ కోరారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## ముత్యాలమ్మ దేవాలయంలో ఘనంగా పూజలు అన్నదానం

(నల్గొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:22 ముత్యాలమ్మ దేవాలయంలో ఘనంగా పూజలు అన్నదానం శ్రావణమాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా రామగిరి లోని ముత్యాలమ్మ దేవాలయంలో ప్రధాన అర్చకుడు ఎలిజాల అంజయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్



ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, చంద్రకళ, మానస, మునాసు వెంకన్న, ఎం ప్రసన్న, సుమతమ్మ, పవన్, అంజన్, నాసు సత్యనారాయణ, వినయ్, మణికుమార్, మానస, కృష్ణయ్య, రాము, కీర్తి తదితరులు పాల్గొన్నారు

## మార్వాడి గో బ్యాక్ వలిగొండలో బంద్ ప్రశాంతం

వలిగొండ ప్రజా గొంతుక మార్వాడి గో బ్యాక్ అంటూ వలిగొండ వర్తక సంగం ఇచ్చిన పిలుపుకు మండల కేంద్రంలో స్వచ్ఛందంగా బంద్ పాటించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు

## మన ఊరు మన వ్యాపారం

చౌటుప్పల్ లో వ్యాపార సంస్థలు బంద్ చేసి నిరసన ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ ఓయూ జెఏసి మార్వాడి గుజరాతి గో బ్యాక్ తెలంగాణ బంధు పిలుపుమేరకు చౌటుప్పల్ వార్తక వ్యాపారస్తుల అందరం మన ఊరు మన వ్యాపారం అనే నినాదంతో వ్యాపార అనుచితి స్థానికేతరుల



వ్యాపారాల గోల్మాల్ వ్యవహారంతో మన వ్యాపారాలు కుదేలై రోజురోజుకు వ్యాపారాలు చేయలేని పరిస్థితులు ఏర్పడుతున్న సమయంలో మనము అంతరించిపోయి మనతో మన షాపులో పనిచేస్తున్న మనపై ఆధారపడి జీవిస్తున్న వారి ఉపాధి కూడా ప్రశ్నార్థకమైతున్న వేళ మనందరం సంఘటితంగా ఉండి మన ఊరు మన వ్యాపారం అనే వాదనకు కట్టుబడి ఉండి ప్రతి ఒక్క వ్యాపారస్తుడు స్వచ్ఛందంగా వారి వారి వ్యాపార సంస్థలు బందు చేసి నిరసన తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక చౌటుప్పల్ క్లాత్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నాటి శ్యాంపసాద్ తడక నరసింహ అశోక్ బిక్షం సంజీవరెడ్డి చంద్రం గణేష్ యాదగిరి రామకృష్ణ హరి శంకర్ రవి జగదీష్ చిరంజీవి సత్యనారాయణ కుమారస్వామి విష్ణు మరియు ఎలక్ట్రికల్ అసోసియేషన్ కిరాణం అసోసియేషన్ ఫుట్వేర్ అసోసియేషన్ సేల్ జోన్ అసోసియేషన్ స్వర్ణకారుల సంఘం పలు సంఘాల అధ్యక్షులు వ్యాపారస్తులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



## మంత్రి శ్రీధర్ బాబును బాలాపూర్ ఉత్సవాలకు ఆహ్వానించిన పారిజాత నరసింహారెడ్డి

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున జరిగే.. గణేష్ ఉత్సవాలకు రావాలని మంత్రి శ్రీధర్ బాబుని కలిసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ....బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి మరియు రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి బాలాపూర్ గణేశుని దర్శనానికి బాలాపూర్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆహ్వానించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్ళెం నిరంజన్ రెడ్డి, నాయకులు ఎల్మెటి అమరేందర్ రెడ్డి, ఎర్ర జైహింద్, బాలింగని జంగయ్య, టేకుల శశిధర్ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, ఇక్కే శ్రీనివాస్, నరహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండలి నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

ఏసీపీ మధుసూదన్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బీఆర్కే ఫంక్షన్ హాల్ నందు గణేష్ పేస్టివల్ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులందరిని పిలిచి పీస్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ ఓటి అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి,ఏసిపి పి.మధుసూదన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ జి.మన్మధ కుమార్ మరియు ఎస్సైలు కనకటి యాదగిరి, కృష్ణ మాల్, రమేష్, నర్సిరెడ్డి, ఉపేందర్రెడ్డి, అజయ్ భార్గవ్ మరియు మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఉబ్బు వెంకటయ్య మరియు మండల ప్రజా ప్రతినిదులు, పోలీసు సిబ్బంది అందరూ ఇట్టి సమావేశములో పాల్గొనడం జరిగింది.ఇట్టి విషయములో ఏసీపీ మధుసూదన్ రెడ్డి కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది. గణేష్ మండలి నిర్వాహకులు తప్పకుండా నిబంధనలు పాటించాలని తెలియజేశారు.డి.జేలకు ఎలాంటి అనుమతులు లేవు పూర్తిగా నిషేధం మండపం వద్ద విద్యుత్ తీగలతో జాగ్రత్తలు పాటించాలి వర్షం సందర్భంగా మండపంపైన పాల్దిన్ కవర్స్ వాడాలి.రాత్రి 10 గంటలకు లౌడ్ స్పీకర్లు ఆఫ్ చేయాలి గణేష్ విగ్రహ ఏర్పాటు కోసం ప్రజల నుండి డబ్బులను బలవంతంగా వసూలు చేయరాదు. గణేష్ మండపాలను ఎవరికి,ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారికి సమాచారం ఇవ్వవలెను.గణేష్ మండళ్ల వద్ద సందర్శించే మహిళలపై, యువతులపై"ఈవ్ టీజింగ్" జరుగకుండా




చూడవలెను.ప్రజలకు అసౌకర్యం కలుగకుండా డి.జె / డి.జె మిక్సర్స్ / హైఫిడిలిటి ( హైఫై ) సౌండ్సిస్టమ్ ఇక్విప్మెంటు విషయంలో చాలా జాగ్రతలు వహించాలి. కొద్ది మంది ఇండ్లలో గుండె జబ్బులు గలవారు, బి.పి గలవారు, వయసు పై బడిన వృద్దులు ఉంటారు. మరియు చదువుకునే విద్యార్థులకు ఆటంకము కలుగ కుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇట్టి సౌండ్ 12 డెసిబేల్స్ దాటి ఉండరాదు.రాత్రి 10-00 గంటలకు " లౌడ్ స్పీకర్లు" ఆఫ్ చేయాలి. ఈ విషయంలో సుప్రీంకోర్టు నిబంధనలను పాటించాలి. లేని యెడల చట్టరిత్య చర్యలు తీసుకొనబడును.డి.జే లు పూర్తిగా నిషేదం తీసుకోవాలి. మైక్ పర్మీషన్ కోసం సంబంధిత ఎ.సి.పి ని సంప్రదించి తప్పని సరిగా పర్మిషన్ తీసుకోవాలి.విధ్యుత్ సరఫరా ఆగకుండా వీధి దీపాలు వెలిగేటట్లు చూడవలెను. షార్టు సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరు ను ఉపయోగించాలి.ప్రజలకు అసౌకర్యం కలుగజేసే ఎటువంటి చిన్న సమాచారాన్ని అయిన మీ దగ్గరలోని పోలీసులకు తెలుపండి. లేదా డయల్ 100 కు ఫోన్ చేయగలరు.ప్రతీ గణేష్ మండలి వద్ద ఉదయం వేళలో మరియు రాత్రి వేళలో ఇద్దరూ లేదా ముగ్గురికి తక్కువ కాకుండా తమ కమిటీ మెంబర్ల ను మండలి వద్ద ఉంచవలెను. పోలీస్ వారు చెకింగ్ కు వచ్చినప్పుడు ప్రతీసారి కనబడవలెను. మండపము దగ్గర అసాంఘిక చర్యలు లేకుండా చూసుకోనవలయును.ప్రతి గణేష్ మండలి దగ్గర విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి. పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.అపరిచిత వ్యక్తుల గూర్చి సమాచారం తెలియజేయాలి.మీ దగ్గరలో ఎవ్వరయిన అనుమానస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచూలు వదిలినట్లయితే వాటిని తాకరాదు. అట్టి సమాచారం దగ్గరలోని పోలీస్ అధికారులకు తెలుపండి.గణేష్ మండలి మొక్క పూర్తి వివరములు నిమజ్జనం కొరకు ఏ రోజు ఎక్కడికి ఏ మార్గం ద్వారా తీసుకు వెళ్తారనే సమాచారం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందుగానే తెలుపండి.గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయవలెను . ( పై భాగంలో రేకులు, ప్లాస్టిక్ కవర్లతో ఏర్పాటు చేయాలి. వర్షపు నీరులోపలికి రాకుండా ఉండడం కోసం ) గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే వేదిక చాలా బలంగా ఉండేటట్లు చూసుకోవాలి. మేకలు, ఇతర జంతువులు రాకుండా తగు జాగ్రత్తలు తీసికోవాలి.గణేష్ మండలి వద్ద పూజా కార్యాక్రమంలో " క్యూ " పద్దతి పాటించాలి. "బారికేడ్లను " విధిగా ఏర్పాటు చేసుకోవాలి.ప్రత్యేకంగా లైటింగ్ సౌకర్యం కోసం మంచి నాణ్యత గల వైరు తో ప్లాస్టిక్ పి.వి.సి పైప్ ద్వారా లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలి. పూర్తి సురక్షితమైన కవరుతో ఉన్న ఫడ్లైట్లను మాత్రమే వాడాలి.గణేష్ మండళ్ల వద్ద ఏప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు, రెండు బకెట్ల ఇసుక ఏర్పాటు చేసుకోవాలి, మరియు ఫైర్ బాల్స్ సమకూర్చుకోవాలి.యువకులు కోపతాపాలకు వెళ్లకుండా " సంయమనం" పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి.ఎటువంటి " రూమర్స్ (పుకార్ల) ను నమ్మరాదు.ప్రజలకు అసౌకర్యం కలుగ కుండా నిరంతర పోలీస్ నిఘా ఏర్పాటు చేయబడింది.సంబంధిత నిర్వాహకులు అవసరం నిమిత్తం ఉపయోగించుట కొరకు మీ దగ్గరలోని పోలీస్ సిబ్బంది ఫోన్ నెంబర్లను వ్రాసి పెట్టు కోనగలరు.వీలైనంతవరకు మట్టి మరియు తక్కువ ఎత్తుగల గణపతులను ప్రోత్సాహించండి. పర్యావరణాన్ని కాపాడండని తెలిపారు.

## త్రినాధ్ రెడ్డి జ్ఞాపకార్థం అమ్మానాన్న అనాధాశ్రమంలో అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ రంగారెడ్డి జిల్లా అంబర్ పెట్ మున్సిపాలిటీ కుంట్లూరు గ్రామానికి చెందిన కీర్తిశేషులు సుంచు త్రినాధ్ రెడ్డి 21వ జయంతి సందర్భంగా శుక్రవారం చౌటుప్పల పట్టణ కేంద్రంలోని అమ్మానాన్న అనాధాశ్రమంలోని అనాధలకు ఆయన తల్లిదండ్రులు సుంచు జంగారెడ్డి లావణ్య



దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు త్రినాథ్ రెడ్డి చిత్రపటానికి కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాత బాల్ రెడ్డి, నాయనమ్మ అండాలు, చెల్లెల్లు హిందూ, చాతుర్య, ఎల్లగిరి గ్రామ మాజీ సర్పంచ్ రిక్కల ఇందిరా సత్తిరెడ్డి సుంచు శ్రీను రెడ్డి, పిన్ని సబితా, పిసాటి అంజిరెడ్డి, కలమ్మ, కోమటిరెడ్డి సుజీవారెడ్డి, పల్లవి, చప్పిడి ప్రదీప్ రెడ్డి, అనూష, రాజేశ్వరి,రిక్కల నిఖితా రెడ్డి, పవ న్యా, అమ్మానాన్న అనాధాశ్రమం వ్యవస్థాపకులు, శంకర పాల్గొన్నారు.ఖ

## తేనేటి విందులో గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావును..

వ్యవసాయ క్షేత్రంలో మీడియా తో "చిట్ చాట్"తిరుమలాయపాలెం.మండలం, ప్రజా గొంతుక తిరుమలాయపాలెం మండల పరిధి దమ్మాయిగూడెం.లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరావు శుక్రవారం తెనేటి విందు



ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్, మీడియా. నీ ప్రత్యకంగా ఆహ్వానించారు. ప్రెస్ క్లబ్ కార్యదర్శి పప్పుల శ్రీనివాస్ మర్యాపూర్వకం గా కలిసి సన్మానించారు.అనంతరం రాయల నాగేశ్వరావు మీడియా తో " చిట్ చాట్ " లో మాట్లాడారు. పలు రాజకీయ, ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలు చర్చకు వచ్చాయి. రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఆయన రాజకీయ జీవితంలో ఎదురుకున్న సమస్య లను గుర్తుచేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయనని ఎంతో ఆదరించారని తెలిపారు. "వారి ఆశీర్వాదం ఎప్పటికీ మరిచిపోలేనిది వారికి జీవితాంతం నేను రుణపడి ఉంటాను.అని ఆయన తెలిపారు. జీవితకాలం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కొనసాగుతాను అని ఆయన స్పష్టం చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలపై మాట్లాడుతూ రిజర్వేషన్ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతోందని, ఎన్నికలకు సంబంధించిన అన్ని అంశాలను ప్రభుత్వం సమగ్రంగా పరిశీలిస్తోందని అన్నారు. త్వరలోనే కీలక నిర్ణయాలు వెలువడతాయని.ఆయన తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు.మందకృష్ణ మాదిగ 30ఏళ్ల పోరాటం. ఎస్సీ వర్గీకరణ. దేశం లోనే మొట్టమోదట తెలంగాణాలో అమలు చేసిన పార్టీ.కాంగ్రెస్ అని తెలిపారు, రైతుల కోసం పంట సబ్సిడీలు, వికలాంగులు, వితంతువుల పెన్షన్లు, పేదల కోసం ఇళ్లు, గిడ్డంగుల విస్తరణ వంటి పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని వివరించారు. ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ఘనమైనవే అవుతాయి. రైతు, కూలి, పేద, మధ్యతరగతి ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుకోవడం, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజీ ఉండదు అని. రాయల. ఈ సంధర్భంగా తెలిపారు.ఖ

## చిత్రలేఖన పోటీలలో జడ్పిహెచ్ఎస్ లింగోజిగూడెం విద్యార్థుల ప్రతిభ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ "కల్టివేటింగ్ ఆర్ట్, హైదరాబాద్" వారు పర్యావరణం పై చౌటుప్పల్ మండల స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగోజిగూడెం లోని విద్యార్థులు జనసేన పార్టీ నాయకులు పర్నే శివారెడ్డి స్పాన్సర్షిప్ చేయడంతో ఏడుగురు విద్యార్థులు పాల్గొన్నారు. దానిలో ఇద్దరు విద్యార్థులు గోల్డ్ మెడల్ మరియు సిల్వర్ మెడల్



సాధించారు. ఆ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమాజ సేవకులు పర్నె శివారెడ్డి పాల్గొని ఏడుగురు విద్యార్థులకు సర్టిఫికెట్లు, ప్రథమ ద్వితీయ స్థానాల పొందిన జంపాల అక్షయ, ద్వితీయ స్థానం పొందిన ఊదరి జయవర్ధన్ లకు గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ మరియు ప్రోత్సాహక బహుమతులు 2000 రూపాయలు మరియు 1000 రూపాయలు చొప్పున అందజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగోజిగూడెం ఆవరణలో ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు పర్నే శివారెడ్డి, పెద్దగొని లింగస్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి,మన పాఠశాల విద్యార్థులు, ప్రైవేటు పాఠశాలకు ఎక్కడ తీసిపోకుండా అన్నింట్లోనూ ముందుండాలని విద్యార్థులందరికీ ఐడి కార్డ్స్ చేపించి అందజేసారు.పాఠశాలకు సంబంధించి విద్యార్థులకు ఏమైనా అవసరాలు కనుక ఉన్నట్లయితే తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ మాధవరెడ్డి, అరుణ, పురుషోత్తమ చారి, విజయలక్ష్మి, రమేష్ రెడ్డి, అనిల్ కుమార్, దేవేందర్ లు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు ఆహ్వానించినపారిజాత నర్సింహారెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున జరిగే గణేష్ ఉత్సవాలకు రావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రావాలని ఆహ్వానించడం జరిగింది పారిజాత నరసింహారెడ్డి మాట్లాడుతూ... బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస



సముదాయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి బాలాపూర్ గణేశుని దర్శనానికి బాలాపూర్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆహ్వానించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్ళెం నిరంజన్ రెడ్డి, నాయకులు ఎల్మెటి అమరేందర్ రెడ్డి, ఎర్ర జైహింద్, బాలింగని జంగయ్య, టేకుల శశిధర్ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, ఇక్కే శ్రీనివాస్, నరహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం23 ఆగస్ట్2025




## ఆభరణాల తయారీలో మార్వాడీలు మోసపూరితంగా వ్యవహరిస్తారు

– చౌటుప్పల్ మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు కందుకూరు కిషోర్ కుమార్ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ ఆభరణాల తయారీలో మార్వాడీలు మోసపూరితంగా వ్యవహరిస్తారని చౌటుప్పల్ మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు కందుకూరు కిషోర్ కుమార్ ఆరోపించారు.ఓయూ జెఏసి పిలుపుమేరకు "మార్వాడి గో బ్యాక్" అనే నినాదంతో చౌటుప్పల్ పట్టణంలోని వ్యాపారస్తులు పాటించిన బంద్ లో చౌటుప్పల్ మండల స్వర్ణకారుల సంఘం సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ మండల అధ్యక్షులు కందుకూరు కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి మార్వాడీలు పాన్ బ్రోకర్ పేరుతో ప్రవేశించి,నేడు వారు పెద్ద పెద్ద జువెలరీ షాప్ లను నడిపిస్తూ,ఇక్కడ స్థానికంగా ఉండే స్వర్ణకార కుటుంబాల పొట్ట కొడుతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు.మాకు చేతిలో పని లేకుండా పోయిందని,పోనీ వారి షాపులలో పని చేద్దామంటే మాకు ఎవరు పని ఇవ్వరని వాపోయారు. మార్వాడీలు ప్రజలను నమ్మించి తమ నగలను వారి షాపుల్లో కుదువ పెట్టుకొనిచెప్పా పెట్టకుండా రాత్రికి రాత్రి జెండా ఎత్తేసిన సంఘటనలు రాష్ట్రం వ్యాప్తంగా ఎన్నో చోటు చేసుకుంటున్నాయన్నారు.ఇప్పటికైనా చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు మార్వాడీలు చేస్తున్న మోసాలను గమనించి,స్థానికంగా ఉండే మన స్వర్ణకారులకు పని కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి ముటుకుల్లోజు శ్రవణ్,జిల్లా ఉపాధ్యక్షులు సుంకోజు సంపూర్ణ చారి,సభ్యులు వెంకటాచారి,,దాసోజు భిక్షమాచారి,మారోజు పాండు,చొల్లేటి శ్రీను, మల్లికార్జున్,ప్రదీప్, నగేష్,రామాచారి,నరసింహ చారి,కృష్ణ,పాండు,సిహెచ్. బిక్షమాచారి తదితరులు పాల్గొన్నారు.

## సేవ్ హైదరాబాద్ పిలుపుని అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం నిమ్మ అంజిరెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల్ బిజెపి అధ్యక్షులు మాట్లాడుతూ....జిహెచ్ఎంసిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బిజెపి ఆధ్వర్యంలో తలపెట్టిన సేవ్ హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు బిజెపి నాయకులను హౌస్ అరెస్టులు చేయడం తగదని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి అన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నాళాలు పొంగడం,రోడ్లు కుంగడం,గల్లీలలో విద్యుత్తు తీగల సమస్యలతో పలువురు చనిపోవడం,కుక్కల బెడదతో తీవ్ర ఇబ్బందులు,చినుకు పడితే చాలు తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు,అంతర్గత మురుగు కాలువలు, త్రాగునీరు సమస్యలు,రోడ్ల డ్యామేజీతో సతమతం అవుతున్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ శాంతియుతంగా నిరసన తెలపడానికి పిలుపునివ్వగా,దానిని అడ్డుకోవడం కోసం పోలీసులను ఉసిగొలిపి మమ్మల్ని ముందస్తు అరెస్టులు చేయడం హేయమైన చర్య అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని,రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తే తప్ప సమస్యలకు పరిష్కారం దొరకదని,తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డే చివరి ముఖ్యమంత్రి అని,భారతీయ జనతా పార్టీ రాబోయే రోజుల్లో అనేక మార్గాల్లో పోరాటాలను ఉధృతం చేస్తుందని పేర్కొన్నారు. బిజెపి చేస్తున్న పోరాటాలకు ప్రజలంతా మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.







## శ్రీశైలంలో ఉత్సవ విగ్రహాల దానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- శ్రీశైల ఉత్తరద్వారంగా వెలసి ఉన్న శ్రీ ఉమామహేశ్వర క్షేత్రానికి అచ్చంపేట పట్టణానికి చెందిన మీనుగ పర్వతాలు నరాయనమ్మ దంపతులు శ్రీ పార్వతీ%– %పరమేశ్వరుల ఇత్తడి ఉత్సవ విగ్రహాలను సమర్పించారు. ఎత్తైన నల్లమల పర్వతాల్లో వెలసిన ఈ దివ్యక్షేత్రంలో దాత కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు మాధవరెడ్డి, ఈఓ శ్రీనివాసరావులు వారికి శాలువాలు కప్పి సత్కరించారు. ఆలయ అర్చకులు వీరయ్య శాస్త్రి వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు.

## సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల దుమ్ముగూడెం నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ శ్రీ కే పి డి వరరాజు సమక్షంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దుమ్ముగూడెం వైద్యాధికారి రుక్మాకర్ రెడ్డి ఆదేశానుసారం కళాశాలకు వచ్చిన టీ. కరుణ ఏఎన్ఎం, కె. వీరభద్రమ్మ ఏఎన్ఎం, సిహెచ్. కల్పన ఆశ వర్కర్, కె. శిరీష ఆశ వర్కర్ సికిల్ సెల్ ఎనిమీయా టెస్ట్ కళాశాల విద్యార్థిని విద్యార్థులందరికీ చేశారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ మల్లెల శ్రీనివాస్ రావు , సీనియర్ బోటనీ అధ్యాపకులు శ్రీ పవన్ కుమార్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## సేవ్ హైదరాబాద్ అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం: ఆకుల శ్రీవాణి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి మాట్లాడుతూ... సేవ్ హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు బిజెపి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అన్నారు.ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలపడం తమ హక్కు అని,అక్రమ అరెస్టులతో బిజెపి కార్యకర్తలను ఎవరూ భయపెట్టలేరని శ్రీవాణి స్పష్టం చేశారు.కాంగ్రెస్ను భూస్థాపితం చేస్తే తప్ప ప్రజా సమస్యలకు పరిష్కారం రాదని,రాబోయే రోజుల్లో బిజెపి పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని శ్రీవాణి హెచ్చరించారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివసించే అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కులను బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ,"లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసే విధానంలో స్పష్టత లేకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఒక పద్ధతి, ఒక ప్రణాళిక ప్రకారం చెక్కులు మంజూరు చేసేవారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో అలాంటి స్పష్టత లేకుండా, ఏ నిష్పత్తి ప్రకారం చెక్కులు ఇస్తున్నారో అర్థం కావడం లేదు. ఇప్పటికే రెండు సంవత్సరాలు గడిచిపోయినా ఇంకా ప్రజలకు తగిన సమాచారం ఇవ్వలేదు. కనీసం ఇకనైనా ప్రభుత్వం ఒక పద్ధతి, ఒక నిష్పత్తి ప్రకారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయాలి" అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మూడు దశాబ్దాల ఫోటోగ్రఫీ సేవలకు ఘన సన్మానం...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో 30 ఏళ్లకుపైగా ఫోటోగ్రఫీ రంగంలో సేవలందించిన సీనియర్ ఫోటోగ్రాఫర్లను గుర్తించి శాలువా కప్పి, మెమోంటో లతో సత్కరించారు.ఈకార్యక్రమానికి పలువురు ముఖ్య అతిథులుగా హజరై మాట్లాడుతూ ఫోటోగ్రఫీ సమాజానికి అద్దం లాంటిదని, ఒక ఫోటో వేల మాటలు చెప్పగలదని ప్రసంగకులు అభిప్రాయపడ్డారు. సన్మానితులు తమ అనుభవాలను పంచుకుంటూ పాత కెమెరాల నుంచి డిజిటల్ యుగం వరకు ఎదురైన మార్పులను గుర్తుచేసుకున్నారు.యువత కెమెరా శక్తిని సద్వినియోగం చేసుకొని సమాజానికి ఉపయోగపడే చిత్రాలను అందించాలని సూచించారు. కార్యక్రమం అనంతరం ఫోటో ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సత్కారం పొందిన సీనియర్ ఫోటోగ్రాఫర్లు ఓదెల మండలానికి చెందిన 40 సంవత్సరాల నుండి ఫోటోగ్రఫీ రంగంలో ఉన్న వెలిసోజు శ్రీనివాస్, శ్రీరాముల శ్రీనివాస్ లు ఆనందం వ్యక్తం చేస్తూ అసోసియేషన్కు కృతజ్ఞతలు తెలిపారు.







## మల్యాలలో ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక/ మల్యాల ఆగస్టు మల్యాల మండల కేంద్రంలో శుక్రవారం రోజున చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు దూడం రామాంజనేయులు ఆధ్వర్యంలో సోనియా గాంధీ గుడి ముందు కేక్ కట్ చేసి ప్రభుత్వ దావఖానలో పేషెంట్లకు పండ్ల పంపిణీ చేయడం జరిగిందిదారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్, శనిగరపు తిరుపతి, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, లక్ష్మణ చారి, మద్రి లక్ష్మణ్, ముద్దం శ్రీనివాస్,దూస వెంకన్న, బాలే శ్రీనివాస్, ఇమామ్, మురళి, అనిల్, సంజీవ్, శంశుద్దిన్, సాయి తదితరులు పాల్గొన్నారు



## మెగాస్టార్ పుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీ నగరం గ్రామంలో మెగా అభిమానులు సందడి చేశారు. మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెగాస్టార్ పుట్టినరోజు సందర్భంగా మెగా అభిమానులు లక్ష్మీనగరం ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు బస్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేసి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో రామారావు, ఎడ్ల శివ, హరిబాబు, అప్పారావు, లంక శివ, వేమన్న, కృష్ణారెడ్డి , దల్లి వంశీకృష్ణ, కెల్లా శేఖర్, సాయి, కొడకలపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.





## కేటీఆర్ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి

శేరిలింగంపల్లి ప్రతినిది, ఆగస్ట్ 22 (ప్రజాగొంతుక) : ఈ నెల 24 ఆదివారం మియాపూర్ లోని నరేన్ గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అధ్యక్షతన జరగనున్న శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి సన్నాహకంగా శనివారం సమావేశం జరగనున్న మియాపూర్ నరేన్ గార్డెన్స్ ను కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు ఉదయం 10 గంటలకు నరేన్ గార్డెన్ కు హాజరయ్యి ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు.



## మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

గ్రంథాలయ సంస్థల చైర్మన్ సువాసిని రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ 22 08 2025మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ బోర్డ్ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి పాల్గొన్నారు. శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామికి అభిషేకాలు, అర్చన కార్యక్రమం నిర్వహించారు. రుద్రాభిషేకం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు బాగా పండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలు భక్తి భావంతో ముందుకు సాగడం వల్లనే సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు కుంటలు జలకల సంతరించుకున్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రజలందరూ ఆలయాలను సందర్శించి భక్తి భావంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి బస్సువప్ప, పని పంతులు, జిల్లా మహిళా మండలి అధ్యక్షురాలు ముక్తా బాయ్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పిలుపుమేరకు సేవ్ హైదరాబాద్



ప్రభుత్వం ఇకనైనా మేలుకుని ప్రజా సమస్యలపై, ప్రజలకు అందే సేవలపై దృష్టి పెట్టాలి : రవికుమార్ యాదవ్ శేరిలింగంపల్లి ప్రతినిది, ఆగస్ట్ 22 (ప్రజాగొంతుక) : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పిలుపుమేరకు సేవ్ హైదరాబాద్ పేరుతో నిర్వహించిన సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనేందుకు భారీ సంఖ్యలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ శ్రేణులతో తరలివెళ్లిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ను అరెస్ట్ చేసిన పోలీసులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ప్రజా పాలన అని మాయమాటలు చెప్పి మోసం చేస్తూ సెక్రటేరియట్ నలుమూలల పోలీసులతో పహారా కాస్తూ, ఎక్కడికక్కడ అరెస్టుల పర్వం కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒక నియంతలా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు, జీహెచ్ఎంసీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర వైఫల్యమైందని, మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే ఉందన, అధికారులతో సమీక్ష చేసి ప్రజల గురించి ఆలోచన చేసిందే లేదన్నారు, ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే మొన్న రామంతాపూర్ లో కరెంట్ షాక్ తగిలి 5 మంది, బండ్లగూడా లో ఇద్దరు చనిపోయేవారా అని ప్రశ్నించారు. జిహెచ్ఎంసి పరిధిలో వారి శాఖల పరిస్తితి అధ్వానంగా ఉందని, విద్యుత్ శాఖ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది, కరెంట్ ఎప్పుడూ వస్తుందో, ఎప్పుడూ పోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. కరెంట్ స్థంబాల ఏర్పాటు చేసి వాటి నిర్వహణ, ప్రజల ప్రాణాలు గాలికి వదిలేశారన్నారు. వర్షాకాలంలో ఎక్కడపడితే అక్కడ నీళ్ళు నిలవడం, రోడ్లు కొట్టుకుపోవడం, గుంతలు ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శానిటైజేషన్ ఐతే మరీ దారుణం ,ఎక్కడ చూసినా చెత్త కుప్పలు, డంపింగ్ యార్డులు, ప్రజల ఆరోగ్యం గాలికి వదిలేశారు, టౌన్ ప్లానింగ్ అధికారులు, కబ్జాదారులు ఒక్కటై వీళ్లే పర్మిషన్లు ఇచ్చి అక్రమ నిర్మాణాలు చేపట్టిస్తున్నారని అన్నారు. నాళాల విస్తరణ లేదు, ఆక్రమణలను తొలిగించేది లేదన్నారు. రోడ్లపై నీళ్ళు నిలవడం ఆగేది లేదు, ట్రాఫిక్ సమస్యలు తీరేది లేదని ఎద్దేవా చేశారు. ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం లేదూ, తీసుకున్నా స్పందన లేదన్నారు. పన్ను వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రజలకు అందించే సేవలపై మాత్రం లేదని, ప్రభుత్వాన్ని, అధికారులను ప్రశ్నించడం మన హక్కు అని, ప్రభుత్వం,అధికారులు ఏమైనా మార్పులు వస్తాయేమోనని ఒకటిన్నర సంవత్సరం చూసాం ఇక అధికారులను, ప్రభుత్వాన్ని పని చేయించేలా ఒత్తిడి తెచ్చే సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, కృష్ణంరాజు, సీతారామరాజు, గోపాలరావు, వంశీ రెడ్డి, నరేందర్ యాదవ్, జితేందర్, శివ సింగ్, లక్ష్మణ్, పట్టాభిరామ్, నవీన్ రెడ్డి, రాము, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలు అభివృద్ధి కోసమే పల్లె పనుల జాతర



ప్రజా గొంతుకు న్యూస్ 22 08 2025వెల్దుర్తి మండలం ఎల్కపల్లి, శేరిల్లా గ్రామాలలో శుక్రవారం పనుల జాతర కార్యక్రమం నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ భవనం నిర్మాణానికి ఎంపీడీవో ఉమాదేవి శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆమె తెలిపారు, గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈపిఆర్ఓ పవన్, పంచాయతీ ఈవో బలరాం రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# యూరియాత గిన మోతాదులో వాడాలి



వ్యవసాయ అధికారి ఝాన్సీ ప్రజా గొంతుక న్యూస్ 22 08 225 మెదక్ జిల్లా వెల్దుర్తి రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని ఆందోళన చెందవద్దని వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ సూచించారు. వెల్దుర్తి మండలానికి శుక్రవారం 460 బస్తాల రావడంతో రైతులకు పంపిణీ చేశారు. శనివారం మరో 560 బస్తాల అందుబాటులోకి వస్తుందని రైతులు ఆందోళన వద్దన్నారు. అధిక మోతాదులో యూరియా వాడకం చేయవద్దని రైతులకు సూచించారు. రైతులకు సరిపడా యూరియా సరఫరా చేస్తామని వదంతులు నమ్మవద్దని సూచించారు.

# కుంటను పూడిస్తే ఊరుకోం... మత్స్యకారుల హెచ్చరిక



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 371 బైశెట్టి చెరువులో జరుగుతున్న రహదారి పనులు తీవ్ర వివాదానికి దారి తీస్తున్నాయి. ఓదెల నుండి పెగడపల్లి వరకు బహుళ రహదారి విస్తరణ పనులు జరుగుతున్న తరుణంలో, రహదారికి ఇరువైపుల సమానంగా మట్టి తీసి వేయకుండా, కాంట్రాక్టర్ అజయ్‌రావు రాజకీయ ఒత్తిళ్లకు లోనై స్థానిక నాయకుల అనుకూలంగా బైశెట్టి కుంటను పూడుస్తున్నాడని మత్స్యకారులు ఆరోపించారు. కుంట పూడ్చివేత వలన రైతులకు నీటి ఎద్దడి సమస్య తలెత్తే ప్రమాదం ఉందని, ఇప్పటికే చేప పిల్లలు వేసిన మత్స్యకారులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. చేపలపై ఆధారపడి జీవనం సాగించే మత్స్యకార కుటుంబాలు జీవనోపాధి కోల్పోయే పరిస్థితి తలెత్తుతుందని, పైగా వినాయక చవితి సందర్భంగా ప్రతీ ఏటా వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగే "వినాయక సాగర్" భవిష్యత్తులో పూర్తిగా అదృశ్యమయ్యే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. కాంట్రాక్టర్ అక్రమ చర్యలను నిలువరించి, తక్షణ విచారణ జరిపించి, రహదారి పనులు సమానంగా జరగేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు, రైతులు, మత్స్యకారులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘ నాయకులు పెండం రాములు, తూడి సురేష్, పెండం ఓదెలు, తూడి ప్రవీణ్, తూడి రాజయ్య, పసెడ్ల స్వామి, పోషవేనా విజ్జిగిరి, తూడి కుమారస్వామి, తూడి శంకర్, మంద రాజయ్య, తీగల కొమురెల్లి, మంద ఆశాలు, పసెడ్ల సంపత్, గరిగంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టు అంజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

ప్రజా గొంతుక/ మల్యాల ఆగస్టు మల్యాల మండలం కొండగట్టులో శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో భక్తులు వేకు జామున లేచి పుష్కరణలో స్నానమాచరించి తలనీలాల సమర్పించి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. భక్తులు విశేషంగా తరలివచ్చారు ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షిస్తున్నారు

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి




69వ ఎస్జిఎఫ్ పరిగి జోనల్ లెవెల్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 69వ ఎస్జిఎఫ్ పరిగి జోనల్ లెవెల్ అండర్ 14 మరియు అండర్ 17 బాల,బాలికల వాలీబాల్ టోర్నమెంట్ ను పరిగి ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించి రాష్ట్ర,జాతీయ స్థాయిలో పేరు ప్రతిష్టలు సంపాదించాలని ఆకాంక్షించారు.అదేవిధంగా క్రీడల ద్వారా క్రమశిక్షణ,పట్టుదల లభిస్తుందని అన్నారు.జట్టు స్ఫూర్తి,ఆరోగ్యం అభివృద్ధి చెందుతాయని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రగతి సాధించాలని, తద్వారా జీవితంలో స్థిరపడాలని అన్నారు.ఇందుకు కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,సొసైటీ చైర్మన్ మొగులయ్య,మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు,బ్లాక్ అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,విద్యాధికారి హబీబ్ అహ్మద్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,వ్యాయమ ఉపాధ్యాయులు,క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోంది : మండికారి బాలాజీ ధ్వజమెత్తారు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బిఆర్ఎస్ బాటలోనే నడుస్తోందని, ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతోందని ఓబీసీ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులు మండికారి బాలాజీ ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల తమ పార్టీపై ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను తీవ్రంగా ఖండించారు.మండికారి బాలాజీ మాట్లాడుతూ "హైదరాబాద్ వస్తున్న మా పార్టీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావును మొయినాబాద్‌లోనే పోలీసులు అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ చేసిన పద్ధతులను ఇప్పుడు పునరావృతం చేస్తోంది. బిజెపి అంటే అంత భయమెందుకు? ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతున్న నిరసనల్ని అడ్డుకోవడం దుర్మార్గం. మా కార్యకర్తలను, నాయకులను లాగిపడేసి అరెస్టు చేయడం సిగ్గుచేటు" అని మండిపడ్డారు.అలాగే, "ప్రజాస్వామ్య హక్కులను అణగదొక్కే ప్రయత్నం చేస్తూ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. బిఆర్ఎస్ పాలనలోనూ ఇలాంటి పరిస్థితులు చూశాం. ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చి, మార్పు కోసం ఆశించారు. కానీ ఇప్పుడు అదే పాత పద్ధతులు మళ్లీ కొనసాగుతున్నాయి. ఇదేనా ప్రజలకు ఇచ్చిన హామీ?" అని ఆయన ప్రశ్నించారు. అరెస్టయిన తమ పార్టీ అధ్యక్షుడు రాంచందర్‌రావుతో పాటు కార్యకర్తలందరినీ తక్షణమే విడుదల చేయాలని మండికారి బాలాజీ డిమాండ్ చేశారు. "అరెస్టులు కొనసాగితే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ నిరంకుశ పాలనను ప్రజలు చూసి మౌనంగా కూర్చోరు. ప్రజా ఉద్యమాలు తప్పక మళ్లీ రగులుతాయి. శుక్రవారం మమ్మల్ని అరెస్టు చేస్తున్నారంటే, రేపు ఎవరినైనా అణగదొక్కే స్థితి వస్తుంది. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడమే మా లక్ష్యం" అని ఆయన హెచ్చరించారు.అదే సమయంలో, హైదరాబాద్‌లో జరిగిన నిరసనల సందర్భంగా పోలీసులు అనవసరంగా లాఠీచార్జ్‌కు దిగారని, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం దురుద్దేశపూర్వక చర్య అని మండికారి బాలాజీ వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలను వింటూ పరిష్కరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం, విరుద్ధ స్వరాలను అణచివేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు.మొత్తానికి, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బిఆర్ఎస్ తరహాలోనే అధికారాన్ని దుర్వినియోగం చేస్తోందని మండికారి బాలాజీ చేసిన ఆరోపణలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి.ఖ

# రోడ్డువేయమంటే అరెస్టా..? బీజేపీ నేత సీతారాం రెడ్డి




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం తోడేళ్లగడ్డ గ్రామం నుండి సీతారాంపురం వరకు రహదారి వేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మండల అధ్యక్షుడు బాలసామి యాదవ్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టాలని బీజేపీ నాయకులు సిద్ధమయ్యారు. అయితే ధర్నా మొదలయ్యే లోపే కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు అరెస్టులకు పాల్పడింది. ఈ పరిణామంపై స్పందించిన బీజేపీ సీనియర్ నాయకుడు సీతారాం రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "రోడ్డువేయమంటే అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం కేవలం స్వార్థ రాజకీయాల కోసం మాత్రమే పనిచేస్తోంది" అని ఆయన మండిపడ్డారు. ప్రజలు ప్రతిరోజూ నడిచే ఈ రహదారి గుంతలతో నిండిపోయి మూడు గ్రామాల వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన వివరించారు. ఇదే అంశంపై బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు జబ్బు పెద్దయ్య యాదవ్ మాట్లాడుతూ %-% గతంలో పాదయాత్రలు, రాస్తారోకోలు చేసిన తర్వాత పంచాయతీరాజ్ అధికారులు రోడ్డు మంజూరు అయ్యిందని హామీ ఇచ్చారని, కానీ పనులు ఇప్పటికీ మొదలుకాలేదని గుర్తు చేశారు. "ప్రజల హక్కు కోసం పోరాడితే అరెస్టు చేయడం సిగ్గుచేటు" అని పెద్దయ్య మండిపడ్డారు.వెంటనే రహదారి పనులు ప్రారంభించకపోతే అచ్చంపేట నియోజకవర్గం మొత్తం మీద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బల్మూర్ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి సైదులు యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ ముదిరాజ్, హరీష్, అంజి, అజయ్, చందు, బాలరాజ్, కిషోర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలకు శుభారంభం.. ఎంఈఓ వై.రమేష్



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం దాసరి పద్మా హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడల పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలను ఎంఈఓ వై.రమేష్ ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,, ఆటలు కేవలం వినోదం మాత్రమే కాదు, శారీరక ఆరోగ్యం, మానసిక ప్రగతికి దోహదపడతాయి. ప్రతి విద్యార్థి ఉత్సాహంతో పాల్గొని, తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర, జాతీయ స్థాయిల వరకు రాణించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి ఆటగాళ్లకు ఉపాధ్యాయుల బహుమతులు ఎస్ జి ఎఫ్ క్రీడల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థుల ప్రోత్సాహార్థం యుపిఎస్ మడక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి ప్రతి విద్యార్థికి రూ.2000 నగదు బహుమతి ప్రకటించారు. అదేవిధంగా జడ్.పి.హెచ్.ఎస్ కనగర్తి ఇంచార్జి హెచ్ఎం రజాక్ మియా కూడా ప్రతి రాష్ట్ర స్థాయి విజేత విద్యార్థికి రూ.2000 నగదు బహుమతి అందజేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎంఈఓ వై.రమేష్ ఇద్దరు ఉపాధ్యాయులను అభినందిస్తూ విద్యార్థుల పట్ల చూపిన ప్రేమ, అంకితభావం వారికి మరింత పట్టుదల నింపుతుంది. ఈ ప్రోత్సాహంతో విద్యార్థులు ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు అని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్నవారుఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పిహెచ్సి కనగర్తి వైద్యురాలు మాధవీ రెడ్డి, మండల వ్యాయామ ఉపాధ్యాయులు హరికృష్ణ, రాజేందర్ రెడ్డి, సదానందం, స్వరూప, కుమార్, శ్రీ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శనివారం23 ఆగస్ట్2025

# పెద్దపులినాగారం గ్రామంలోఇంకుడుగుంతలు ప్రారంభం





కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ ఇంకుడు గుంతలకు ప్రాధాన్యం ఇవ్వండి: కేఎల్ఆర్ ప్రభుత్వ బడుల్లో మరుగుదొడ్ల నిర్మాణం ( ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో పెద్దపులి నాగారం గ్రామంలో.. మహేశ్వరం మండల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజులపల్లి నరసింహ మాట్లాడుతూ....వర్షాకాలంలో పడుతున్న ప్రతీ నీటిబొట్టును ఒడిసి పట్టినప్పుడే భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి ఉండదని మహేశ్వరం నియోజకవర్గం గాజులపల్లి నరసింహ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పనుల జాతర - 2025లో ఇంకుడు గుంతలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలను కోరారు కేఎల్ఆర్.నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో మరుగుదొడ్లు సహా మౌలిక సదుపాయాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను కిచ్చెన్న కోరారు.పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. 2199 కోట్ల రూపాయల లక్ష పనులకు పైగా శ్రీకారం.పనుల జాతరతో.. ప్రజలకు ఉపాధి కల్పన, గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తోందని లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జలసంరక్షణ, వ్యవసాయాభివృద్ధి, జీవన ప్రమాణాలు పెరుగుదల, గ్రామీణ రోడ్లు, కమ్యూనిటీ టాయిలెట్స్ సహా వివిధ పనుల జాబితాను పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని... అందుకు కాంగ్రెస్ శ్రేణులు సహకరించాలని మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో.. మాజీ వాట్సాప్ లో మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది



# జాతీయ అవార్డు గ్రహీత భజరంగ్ కు సన్మానం

(నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:22 ఇటీవల జరిగిన జాతీయ ఫోటోగ్రఫీ పోటీలలో బంగారు పతకం పొందిన సాక్షి సీనియర్ కూడా జర్నలిస్ట్, వాకర్స్ అసోసియేషన్ ఫౌండర్ మెంబర్, యోగ ఇన్స్ట్రక్టర్ కంది భజరంగ్ ప్రసాద్ నుఎన్జీ కాలేజీ వాకర్స్ అసోసియేషన్, నిత్య యోగ సాధకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారు ప్రసాద్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీలో ప్రతి సంవత్సరం అవార్డులు పొందుతూ, యోగా రంగంలో అందరిని ప్రోత్సహిస్తూ, ఎన్జీ కళాశాల వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకింగ్ ట్రాక్ కోసం కృషి చేసిన వారిలో ప్రధాన పాత్ర పోషించాడని ఈరోజు 80 అవార్డు లు సాధించడం జిల్లాకు ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రాన్స్ దేశస్థుడు అడ్రైయిన్ సిలేరియర్ ,వాకర్ అసోసియేషన్ గౌరవ సలహాదారు గుండబోయిన లింగయ్య, ప్రధాన కార్యదర్శి పసల శౌరయ్య, ప్రచార కార్యదర్శి చింతపల్లి వెంకన్న, భావన శ్రీనివాసరావు, యోగా గురువులు రాపోలు వెంకటేశ్వర్లు, సింగం ప్రవీణ్, యోగా సాధకులు రవీందర్ రెడ్డి,రమేష్, శ్రీనివాస్, భూషణ్, శ్రీనివాస్ నారాయణరెడ్డి, రవికాంత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

# చిన్నమారుర్ గ్రామాన్ని పరిశీలించిన బిజెపి నాయకులు







ఎస్సీ కాలనీ ని సందర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు కురువ మల్లయ్య. చిన్నమారుర్ గ్రామంలో ఎస్సీ కాలనీ ఇళ్ల మధ్య నిలిచిన వర్షపు నీరు.గ్రామంలో విజృంభిస్తున్న దోమలు, అంటు వ్యాధులు.చిన్నంబావి మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కత్తి జానీ.ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి, ఆగస్టు 22: చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారూర్ గ్రామంలో ఎస్సి కాలనీలోని ఇళ్ల మధ్యలో వర్షపు నీరు మరియు జూరాల నీరు నిలిచి దుర్వాసనతో ప్రజలు అల్లాడుతున్న విషయము తెలుసుకున్న బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు, మండల నాయకులు, జిల్లా నాయకులు, చిన్నమారుర్ గ్రామంలోని ఎస్సీ కాలనీ సందర్శించారు. రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ పారిశుద్ధ్యం పై నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామ పంచాయతీ సెక్రటరీ వర్షపు నీటి నిలువలను దారి మళ్లించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన అధికారులు నిమ్మకు నీరేతిన్నట్టు ఉండటం బాధాకరమైన విషయమని అన్నారు. వర్షపు నీటి నిలువను దారి మళ్లించి ఎలాంటి అంటువ్యాధులు బారిన పడకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లాలి, క్లోరిన్ పిచ్చికారి చేయాలని అన్నారు. గ్రామానికి రెగ్యులర్ పంచాయతీ సెక్రెటరీ లేకపోవడం గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించాల్సిన అధికారులు లేకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. గత 40 సంవత్సరాలు పైబడి చిన్నమారుర్ ఎస్సీ కాలనీ ప్రజలు ఊరు విడిచి కొత్తగా స్థిరపడినా, ఇప్పటిదాకా ప్రభుత్వాలు గానీ, నాయకులు, గానీ పట్టించుకోకపోవడం రాష్ట్ర బిజెపి నాయకులు కురువ చిన్న మల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వ మారిన గెలిచిన ఈ ఊరిని ఒక్కసారి కూడా చూసే ప్రయత్నం చేయలేదని ఒకవేళ అలా చేస్తే ఈ కాలనీ ఇలా ఉండే పరిస్థితి ఉండకపోవచ్చునని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో రోడ్లపై వర్షపు నీరు, ఇండ్ల మధ్యన వర్షపు నీరు, మురికినీరు చేరి దుర్వాసనతో దోమల కాటుకు అనారోగ్య బారిన పడుతున్న ప్రజల ఇబ్బందులను గుర్తించని మండల అధికారులనీ మండిపడ్డారు. నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సొంత మండలం అయిన మంత్రి ఒక్కసారైనా చిన్న మారుర్ గ్రామానికి వచ్చి ఎస్సీ కాలనీ ప్రజలు పడుతున్న ఇబ్బందులను నిలువ ఉన్న మురికి నీటిని, దుర్వాసన వస్తున్న ప్రజలు జీవిస్తున్న జీవన విధానాన్ని గమనించి సమస్యలను పరిష్కారం చేయాలని ఎస్సీ కాలనీలో వర్షపు నీరు,జూరాల కాలువల నీరు ప్రజలు నివసించే గృహాల మధ్యకు రాకుండా తక్షణమే మరమ్మతులు ఏర్పాటు చేయాలని అధికారులను, నాయకులను కోరడం జరిగింది. అదేవిధంగా మంత్రి సొంత మండలంలో సొంత గ్రామానికి పక్కల ఉన్న చిన్నమారు గ్రామాన్ని సందర్శించి ఎస్సీ కాలనీలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా కోరారు. గృహాలు లేని అర్హులు అయినా వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలనీ కోరారు. ఇప్పటికే భూములు, ఇండ్లు ఉన్న వారికి ఇళ్లు కేటాయించడం అన్యాయం. నిజంగా పేద ప్రజానీకానికే ఇళ్లు లభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామస్తులు విద్యుత్ సమస్యలపై కూడా ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో విద్యుత్తు సరఫరా అస్త వ్యస్తంగా ఉందనీ. రోడ్ల వెంట విద్యుత్ బల్బులు వెలగడం లేదనీ. గ్రామపంచాయతీ సెక్రటరీ లేక పోవడంతో సమస్యలు పరిష్కరించబడడం లేదనీ. చీకట్లో మేము జీవించడం తప్పదా అని వాపోయారు. చిన్నమారుర్ ఎస్సీ కాలనీ ప్రజలు మంచి రోజులు కోసం ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమంలోఎస్ సి మోర్చా మండల అధ్యక్షుడు కత్తి జానీ, వనపర్తి జిల్లా ఓబీసీ కార్యదర్శి మేకల చెన్నయ్య యాదవ్, ఉపాధ్యక్షులు గణేష్ రెడ్డి, ఉగ్ర నరసింహ, హిట్లర్ నరసింహ, తగరం నాగరాజు, డిఎన్ రాము, తగరం కృష్ణయ్య, గ్రామ నాయకులు రామకృష్ణ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ ఉట్కూర్ మండలలా కమిటీ ఎన్నిక నియామక పత్రం అందచేత బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కెవి నరసింహ



ప్రజా గొంతుక ప్రతినిధి మక్తల్:- ఆగస్టు-22నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లో శుక్రవారం ఉదయం బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు కెవి నరసింహ ఆధ్వర్యంలో కృష్ణ ఉట్కూర్ మండలలా కమిటీ ఎన్నిక తో పాటు నియామక పత్రం అందచేయడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతితులుగా బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కె వి నరసింహ విశిష్ట అతితులుగా బహుజన సమాజ్ పార్టీ కోశాధికారి నేరటి మల్లికార్జున మాలరెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమనీ ఉద్దేశించి కెవి నరసింహ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారాం అసెంబ్లీ పరిధిలో ఉన్న అన్ని మండలాల కమిటీలా నియామకలలో భాగంగా కృష్ణ ఉట్కూర్ మండలాల కమిటీలా నీయమకం తో పాటుగా నియమాకా పత్రాలు ఇవ్వడం జరిగింది అని అన్నారు అలాగే పార్టీ కండవలు ఎస్తూ నియామక పత్రాలను అందచేయడం జరిగిందిమల్లికార్జున మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ లో సబ్బండా వర్గాలకు అవకాశాలు ఇవ్వడం మా ప్రతేకత అని అన్నారు బహుజనుల కోసం ఉన్న ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని అన్నారు కృష్ణ మండల కమిటీ అధ్యక్షులు గా చేగుంట మారెప్ప ఉపాధ్యక్షులు గుండెబాల్లూరు కావాలి తిరుపతి కార్యదర్శి గుండెబాల్లూర్ జి రవి ప్రధాన కార్యదర్శి ముడుమాల్ బోయ రవి కోశాధికారి చేగుంట బస్వారాజ్ సోషల్ మీడియా కన్వినర్ చేగుంట ప్రకాష్ లను ఎన్నుకున్నారు అలాగే ఉట్కూర్ మండల అధ్యక్షులు గా వాకిటి సంజీవ్ ఉపాధ్యక్షులు గా జి వెంకటేష్ కార్యదర్శి గా ఉషాప్ప లను నియమిస్తూ నియమిక పత్రాలు అందచేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మక్తల్ పట్టణ అధ్యక్షులు లక్ష్మన్ మక్తల్ మండల అధ్యక్షులు జె భేమేష్ హిందూపూర్ అనిల్ మహాదేవ్ అశోక్ అంజి వెంకటేష్ అసెంబ్లీ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పేదలకు కేటాయించిన నివేశన స్థలంలో మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలి.




లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి. ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజుసిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్. అర్హులైన పేదలకు కేటాయించిన నివేశన స్థలాల్లో అక్రమంగా డంపింగ్ యార్డ్ కు కేటాయించడం సిగ్గుచేటని, వెంటనే డంపింగ్ యార్డ్ ని ఎత్తివేసి ఇందిరమ్మ ఇల్లు పూర్తిస్థాయిలో నిర్మించి ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున అర్హులైన పేదలతో ఎమ్మార్వో కార్యాలయం వరకు ప్రదర్శన ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డిఓ రమేష్ బాబుకు వినతి పత్రం ఇచ్చారు. ఆర్డీవో మాట్లాడుతూ సమస్యను అతి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వాసుదేవ రెడ్డి మాట్లాడుతూజమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 275, 77, 78లలో అర్హులైన పేదలను గుర్తించి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2006 సంవత్సరంలో సుమారు 370 మంది కి నివేశన స్థలాలు కేటాయించారని, ఇందిరమ్మ పథకంలో భాగంగా కొంతమంది స్లాబ్ లెవల్, లెంటల్ లెవెల్, కొన్ని ఇండ్లు నేర్చుకున్నప్పటికీ పూర్తిస్థాయిలో నిర్మించుకున్నప్పటికీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ కు కేటాయించడం మూలంగా ఇళ్ల మధ్యలో మున్సిపాలిటీ వారు చెత్తాచెదారం వేస్తూ ఇబ్బందులు పెడుతున్నారన్నారు. దీంతో నివాసయోగ్యంగా లేక కనీస వసతులు లేకపోవడం మూలంగా అక్కడ నివాసం ఉంటున్నఉంటున్నారు పట్టణ కేంద్రంలోని అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్నారు. లబ్ధిదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే అక్రమంగా మున్సిపాలిటీ వారు కొన్ని ప్లాట్లను స్వాధీనం చేసుకుని డంపింగ్ యార్డ్ కు వాడుకుంటున్నారని ఇది సరైనది కాదన్నారు.పేదలకు కేటాయించిన నివేశన స్థలాల్లో అక్రమంగా కేటాయించిన డంపింగ్ యార్డ్ తొలగించి, పేదలకు నివాసయోగ్యానికి ఉపయోగపడే విధంగా మౌలిక వసతులైన కరెంటు నీళ్ల సౌకర్యం రోడ్ల సౌకర్యం కల్పించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జమ్మికుంట మండల కార్యదర్శి శీలం అశోక్ మండల కమిటీ సభ్యులు బాసిర సంపత్ రావు, దండిగారి సతీష్, కన్నం సదానందం, వడ్లూరి కిషోర్, అర్హులైన పేద లబ్ధిదారులు నాగిశెట్టి వెంకటేశ్వర్లు, గూడెం రాజు, ఎండి ఫయాజుద్దీన్, కనకం సరోజన, మేకల రాజేందర్, దామెర సంతోష్, విజయ, మార్త కృష్ణవేణి, సుమతి, మధునయ్య, సమ్మయ్య, హేమలత, స్వప్న తదితరులు వందమంది పాల్గొన్నారు.

# బోనాలతో నీ సన్నిధికి వచ్చాం ఆశీర్వదించి తల్లి

కొండారెడ్డిపల్లి లోఘనంగా పోచమ్మ అమ్మవారి బోనాలు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:) రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల కొండారెడ్డిపల్లి గ్రామంలో ఈరోజు ఘనంగా పోచమ్మ అమ్మవారికి గ్రామ పెద్దల సమక్షంలో బోనాలు జరిపించడం జరిగింది గ్రామంలోని ప్రజలు బోనాలతో అమ్మవారి



మొక్కుబడులను తీర్చుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలోగ్రామ మాజీ సర్పంచులు పల్లె స్వాతి బాలేశ్వర్,రాజు,మాజీ డిప్యూటీ సర్పంచులు సూరం శ్రీనివాస్,శివకుమార్,గ్రామ పెద్దలు శేఖర్ రెడ్డి,కుమ్మరి సత్యనారాయణ,శ్యాం కుమార్,తిరుపతి రెడ్డి,సూరం శేఖర్ బుర్రి మల్లేష్ గౌడ్,ఉడిత్యాల వెంకటేష్,కుమ్మరి కరుణాకర్,వంగూరి జంగయ్య,వట్టెల జంగయ్య,మల్లేష్, శంకర్,బండ మల్లేష్ గ్రామ యువకులు శ్రీనివాస్ రెడ్డి,ప్రవీణ్,శేఖర్ అమర్నాథ్ రెడ్డి,వరుణ్ గౌడ్ గ్రామ ప్రజలు గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కి మొక్కులు చెల్లించి గ్రామం కు గ్రామం యొక్క ప్రజలకు అమ్మవారి ఆశీస్సులతో ఎల్లప్పుడు ఉండాలని సుఖశాంతులతో జీవించాలని కోరడం జరిగింది...

# అలరించిన హర్షిత రెడ్డి, రుచితా రెడ్డిల భరతనాట్య ఆరంగేట్ర ప్రదర్శన

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్ట్ 22 (ప్రజాగొంతుక) : అక్కాచెల్లెళ్ల భరతనాట్య అరంగేట్ర ప్రదర్శన ఆధ్యాంతం ఆకట్టుకుంది. మాదాపూర్ లోని శిల్పకళా వేధికలో శుక్రవారం నిర్వహించిన ఆరంగేట్ర ప్రదర్శనలో కొత్తకాపు హర్షిత రెడ్డి, కొత్తకాపు రుచితారెడ్డిలో భరతనాట్య గురువు సంతోష్ కుమార్ తమంగ్ పర్యవేక్షణలో నాట్య మయూరాలుగా మైమరచి నటించారు. షణ్ముఖ కౌత్వం, అలరిపు, జతిస్వరం, శబ్దం, పదవర్ణం, నటనం, ఆడినార్, రామచంద్ర భజన, తిల్లాన అంశాలను భరతనాట్య నృత్యరూపకంలో నర్తించిన తీరు చూపరులను కట్టిపడేసింది. నాట్యం పట్ల ఇష్టం, గౌరవం, సాధన పట్ల ఏకాగ్రతలను వారి నృత్యం ద్వారా చూపించారంటూ కర్ణాటిక్ సంగీత గురువు డాక్టర్ మీనాక్షి పద్మనాభం అన్నారు. ఈ కార్యక్రమంలో హర్షిత, రుచితల తల్లిదండ్రులు గాయత్రి, జగన్మోహన్రెడ్డి, భరతనాట్య గురువు డాక్టర్.పీ ఇందిరా హేమ, కూచిపూడి గురువు డాక్టర్.విజయపాల్ పతోత్, వోకల్స్ జయకుమార్ భరద్వాజ, గౌతమ్, గోపాలకృష్ణ, రాయప్రోలు సుధాకర్, వెంకటేశం, రవికుమార్లు పాల్గొన్నారు.



# మల్యాల లో వృద్ధుడు ఆత్మ హత్య

ప్రజా గొంతుక /మల్యాలమల్యాల మండల కేంద్రంలో శుక్రవారం జీవితం మీద విరక్తి చెంది వృద్ధుడు బలవన్మరణం చేసుకున్న వృద్ధుడు చేసుకుంది.ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన బైరి బీరయ్య (68) కూలీ పనులు చేసుకుంటూ,తన భార్యతో కలిసి జీవించేవాడు. గత కొన్ని సంవత్సరాలుగా అతని భార్య మతిస్థిమితం సరిగా లేక మానసిక వ్యాధి తో బాధపడుతుండేది ధీనితో పాటు భీరయ్య ఆరోగ్యం సహకరించక కుటుంబ ఆర్థిక పరిస్థితులు తట్టుకోలేక తన ఇంటిలో ఉరివేసుకుని చనిపోయినట్లు ,మృతుని కొడుకు రాజమల్లు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు



# దళితవాడలో బోనాల సంబరాలు

వనపర్తి జిల్లా (ప్రజా గొంతుక) ఆగస్టు 22 వనపర్తి జిల్లా కేంద్రంలోని హరిజనవాడ, గాంధీనగర్,ఇందిరా కాలనీ ప్రజలు ఘనంగా బోనాల పండుగ జరుపుకోవడం జరిగింది బోనమెత్తి అమ్మవారికి సమర్పించి కర్రెమ్మ పోచమ్మ అమ్మవార్లను మొక్కులు తీర్చుకోవడం జరిగింది దళితవాడలో ప్రతి సంవత్సరం బోనాల పండుగ ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది ఇట్టి బోనాల పండుగలో మహిళలు చిన్నారులు బోనాలు ఎత్తుకొని అమ్మవారి దర్శనం చేసుకుని అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం జరుగుతుంది ఈ బోనాల పండుగలో మహిళలు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి సంవత్సరం బోనాల పండుగ ఘనంగా సంబరాలు చేసుకోవడం జరుగుతుంది ఈ బోనాల పండుగ సందర్భంగా అందరికీ వనపర్తి పట్టణ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు



# పనులజాతరకార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 22 ఆగస్టు 2025. చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ పాపయ్య పేట గ్రామము లో , నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి , మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతర ప్రారంభోత్సవ నూతన పనుల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో నూతన పనులకు శంకుస్థాపన చేసి పూర్తయిన పనులను ప్రారంభించారు .జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపాధి కల్పించడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. రైతులకు ఉపాధి హామీ పథకంలో ఉద్యానవనం పంట సాగులో సబ్సిడీ ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ప్రభుత్వ నుండి వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు .అమీనాబాద్ గ్రామంలో 15 లక్షల పనులకు శంకుస్థాపన చేశారు.అలాగే పాపయ్యపేట గ్రామంలో సుమారు 20 లక్షల పనులకు శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు..ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఏపిడి స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఓ ఏపీఎం అధికారులు మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ ,పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి, రామనంద్, మండల అధ్యక్షుడు, మండల నాయకులు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు మండల కమిటీ నాయకులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..









# గుర్రంపోడు మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా కమతం జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమతం జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం గుర్రంపోడు మండల కేంద్రంలో గుర్రంపోడు మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ప్రెస్ క్లబ్ సభ్యులు జగదీశ్ రెడ్డిని శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు రావుల వెంకటనారాయణ గౌడ్, అధ్యక్షులు ఎడవల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి కొత్త నాగరాజు, కోశాధికారి బోయపల్లి సైదులు గౌడ్,ప్రచార కార్యదర్శి వద్దిరెడ్డి శివారెడ్డి,కార్యవర్గ సభ్యులు ఐతరాజు నాగరాజు,ముష్టిపల్లి లింగస్వామి,పోలేపల్లి శేఖర్, దాము యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

# రామ్ రెడ్డి పల్లిగ్రామంలో అంగరంగ వైభవంగా బోనాల సంబరాలు.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):రామ్ రెడ్డి పల్లి గ్రామంలో ఎస్సీ అర్జునవాడ బోనాల సందర్భంగా బొడ్రాయి దగ్గర నుండి అమ్మవార్లకు బోనాలు ముత్యాలమ్మకు డప్పు చప్పులతో కోలాట చెప్పులతో అంగరంగ వైభవంగాఅమ్మవార్లకు బోనాలు సమర్పించారు .ఆ తల్లి దీవెనలతో ఊరు ప్రజలందరూ , గ్రామ పెద్దలు కమిటీ సభ్యులుచల్లగా ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో,లపంగి పెద్ద యాదయ్య. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సి సెల్ కన్వీనర్. సిరిపంగి శ్రీనివాస్. లఫంగి వెంకటేష్ ,మాజీ వార్డ్ వార్డ్ నెంబర్ వినోద్ కుమార్ ,లఫంగి రవి ,లపంగి దర్శనం, లఫంగి కృష్ణయ్య. లఫంగి మహేందర్ ,లపంగి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# మృత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గుజ్జుల

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం కొలనూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన తోట చంద్రయ్య తండ్రి తోట లింగయ్య మరణ వార్త తెలిసి, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి శుక్రవారం వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యంగా నిలబడాలని సూచించారు.ఈ సందర్భంగా బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజయ్ రెడ్డి, పుల్లూరి పృధ్వీరాజ్, ఎలిగేడు మండల అధ్యక్షులు రంజిత్ రెడ్డి, బిక్షపతి, మనోహర్, నారాయణస్వామి, చౌదరి, మహేందర్, అశోక్ రావు, కొల్లూరు మాజీ సర్పంచ్ రాజులయ్య, కొంగర అనిల్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు





# సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలి

డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలో బండవేలికిచర్ల గురుకుల పాఠశాలలో సీజనల్ వ్యాధుల పట్ల హాస్టల్ విద్యార్థులు మీ యొక్క ఆరోగ్యం బాగుకోసం ఈ వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని కుల్కచర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో మలేరియా,ఫైలేరియా,చికెన్ గున్యా,డెంగ్యూ జ్వరాలు, దోమకాటు వల్ల వస్తాయని అన్నారు.అలాగే నీరు కలుషితం కావడం వల్ల టైఫాయిడ్ జ్వరం (డయేరియా) నీళ్ళ విరేచనాలు (డీసెంట్రీ) బంక విరేచనాలు (గాస్ట్రో ఎంట్రైటీస్) అతిసార వ్యాధి మొదలగు వ్యాధులు వస్తాయని తెలిపారు.ముఖ్యంగా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా తప్పకుండా పాటించాలని సూచించారు.వర్షం పడ్డప్పుడు గుంతలలో నీటి నిల్వలు లేకుండా చేయడం వల్ల దోమలు,లార్వాలుగా ఆ తర్వాత గుడ్లుగా అనంతరం దోమలుగా రూపాంతరం చెంది వాటిని అభివృద్ధి చేసుకుంటాయి.అలా కాకుండా ఉండాలంటే గుంతలను ఎప్పటికప్పుడు మట్టితో కప్పి జాగ్రత్తలు తీసుకోవాలనీ తెలిపారు. ముందే వర్షాకాలం కాబట్టి తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ నవీన్,హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య,సుజాత,ఆశ కార్యకర్తలు మరియు హాస్టల్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వెళ్లి వంగపల్లి మాజీసర్పంచ్నిపరామర్శించిన “తాజా మాజీ ఎంపిపి బద్దిపడగా కృష్ణా రెడ్డి”

(ప్రజా గొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:22:: మద్దూరు న్యూస్:: ఆగస్టు 16 శనివారం రోజు చేర్యాల రెవిన్యూ డివిజన్ సాధనకై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీని నెరవేర్చాలని చేర్యాల జేఏసీ నాయకుల సమక్షంలో మద్దూరు మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించగా, అట్టి ర్యాలీలో పాల్గొన్నటువంటి, వంగపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, గ్రామ మాజీ సర్పంచ్ మాడిశెట్టి ఆంజనేయులు ర్యాలీలో వెళుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు బైక్ పై నుండి కిందపడి గాయపడడంతో స్థానిక పార్టీ నాయకులు వెంటనే చికిత్స కోసం సిద్దిపేటకు తరలించారు, ఇప్పుడు ప్రస్తుతం వారు హైదరాబాద్ లో ఉన్నటువంటి ఓజోన్ హాస్పిటల్ లో అడ్మిట్ చేయగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్నటువంటి ఉమ్మడి మద్దూరు మండలాల తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి మరియు బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జంగిటి కమలాకర్, పార్టీ సీనియర్ నాయకుడు నల్ల బాల్ రెడ్డి తో శుక్రవారం22 నాడు ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు, అదేవిధంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా వారు త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు, మరియు అక్కడే ఉన్నటువంటి కుటుంబ సభ్యులతో కూడా కాసేపు మాట్లాడారు. పరామర్శ అనంతరం కృష్ణ రెడ్డి మాట్లాడుతూ, జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి వీడియో కాల్ లో మాట్లాడారని, ఆంజనేయులుని పరామర్శించారని, అతని ఆరోగ్య పరిస్థితి రీత్యా డాక్టర్లను అడిగి తెలుసుకున్నారని, ఎటువంటి ఇబ్బంది ఉన్న 24 గంటలు ఏ సమయానికైనా సరే నాకు ఫోన్ చేయాలని ఎమ్మెల్యే వారితో మాట్లాడినట్లు తెలిపారు, వారు త్వరగా కోలుకుని సాధారణ విధంగా ప్రజలలో తిరగాలని కోరుకుంటున్నానని అన్నారు.



RNI:TGTEL/25/A1032

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శనివారం23 ఆగస్ట్2025

# బిలిఒకే రోజు "రూ.23 కోట్ల 22 లక్షల" పనులకు శంకుస్థాపనలు ..



వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి జిల్లా ( ప్రజా గొంతుక ) ఆగస్టు 22పనుల జాతర కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం ఒకేరోజు 23 కోట్ల 22 లక్షల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే అంగన్వాడి కేంద్రాల బినిర్మాణాలకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు 18 నెలల్లో మొత్తం రూ: 1759 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామని ఇందులో భాగంగానే శుక్రవారం చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో పలు అంగన్వాడి కేంద్రాలు, గ్రామపంచాయతీ నూతన భవనాల ప్రారంభంలో, రహదారుల ఇబ్బందులు తొలగించేందుకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాల, హెల్త్ సెంటర్లు, పాఠశాల భవనాలను ప్రారంభాలు చేపట్టినట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు గత పదేళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి కేవలం, పేపర్లకు పరిమితమై భూతద్దంలోనే కనిపించిందన్నారు నేటి ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన అభివృద్ధి పనుల జాతర కొనసాగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, గ్రామాలలోని ప్రతి ఒక్కరికి ఉచిత విద్యుత్తు, మహిళలకు వడ్డీ లేని రుణాలు లాంటి అనేక పథకాలు చేపట్టడంతో గ్రామాలలో నేడు పండగ వాతావరణం నెలకొందని ఎమ్మెల్యే పేర్కొన్నారురానున్న కాలంలో వనపర్తి నియోజకవర్గాన్ని విద్యాపరంగా, క్రీడలపరంగా వైద్యం పరంగా, మహిళలకు స్వయం ఉపాధిపరంగా, ప్రతి రంగంలోనూ అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన శుక్రవారం, ఖిల్లా గణపురం మండలం, వనపర్తి మండలం, వనపర్తి పట్టణం, గోపాల్పేట మండలం, రేవల్లి మండలం, గేదెల మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనను ప్రారంభోత్సవాలు నిర్వహించారు ఈకార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



కొత్త అసైన్మెంట్ భూములకు అర్హుల జాబితా సిద్ధం చేయాలి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తుల, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులకు నోటీసుల జారీ పూర్తి చేశామని, ఈ దరఖాస్తుల ఆన్ లైన్ లో నమోదు చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి మండలంలో గ్రామాల వారిగా కొత్త అసైన్మెంట్ కోసం వచ్చిన దరఖాస్తుల, అర్హుల వివరాల జాబితా అందించాలని అన్నారు. ఆగస్టు నెలాఖరు వరకు భూ సమస్యల దరఖాస్తులు ఆన్ లైన్ నమోదు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రైవేటు పట్టా భూములలో సదా బైనమా దరఖాస్తులను హైకోర్టు అనుమతి వచ్చిన తర్వాత పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. పీఓటీ కేసులలో కొత్త అసైన్మెంట్ భూమి కింద ప్రభుత్వం లబ్ధి చేకూర్చేందుకు అర్హుల జాబితా సిద్ధం చేసుకోవాలని, ప్రభుత్వ తదుపరి ఆదేశాల ప్రకారం ఈ అసైన్మెంట్ చేయడం జరుగుతుందని అన్నారు. నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని అన్నారు. మనమే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు తీసుకుని తిరస్కరిస్తే అనవసరంగా అసంతృప్తి వస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులు ఏదైనా డాక్యుమెంట్ ఉంటే ఆమోదించే పరిస్థితి ఉంటే వాటిని ఫాలో అప్ చేయాలని అన్నారు. భూ సమస్యల దరఖాస్తుల డిస్పోజల్ వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్ , తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇల్లు భూమిపూజ చేసిన నిశాంత్ రెడ్డి

గొల్లపల్లి మండలం ఆగస్టు 22 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం బొంకూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం నేడు బొంకూర్ గ్రానికి చెందిన లబ్ధిదారులకు ప్రొస్డింగ్ కాపీలను అందజేసి వారి నూతన గృహ నిర్మాణానికి ముగ్గు పోసి ఇంటి నిర్మాణం ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి .ఇందిరమ్మ ఇల్లు తమకి రావడంతో లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ మాజీ సర్పంచులు రెవెళ్ళ సత్యనారాయణ గౌడ్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ అవునూరి శ్రీధర్ నాయకులు ములకాల శ్రీనివాస్ తాడూరు సత్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్షుడు క్యాస సాగర్ కార్యదర్శి కనక లక్ష్మి హౌసింగ్ ఏఈ శ్రీకాంత్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

కులకచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో బీజేపీ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికి రెండు సంవత్సరాల దగ్గరికి వస్తున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృశ్య బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు పిలుపు మేరకు హైదరాబాద్ లో అక్కడీ రోడ్ల పరిస్థితి అధ్వానంగా మరియు లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారి ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భంలో చలో సెక్రటేరియట్ ముట్టడికి పిలుపు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతున్న బిజెపి నాయకులు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నగర్ కాటన్ పల్లి అంజిలయ్య, దిశా అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, చంద్రలింగం, మిద్దె హనుమంతు, మండల కార్యదర్శి కొండ ఆంజనేయులు, శక్తి కేంద్ర ఇన్చార్జ్ గాదె మల్లేష్, గోపాల్ నాయక్ తదితరులు ఉన్నారు.

# మీ దాంపత్యం చిరకాలము సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని...

టిపిసిసి గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ధరూర్ రవి, ప్రజా నాయకులు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య దంపతులకు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు.











# హై స్కూల్ విద్యా బోధన పై ప్రత్యేక దృష్టి సారించాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం హై స్కూల్ విద్యా బోధన పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంగా పని చేయడంలో గాడిలో పడ్డాయని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదని కలెక్టర్ తెలిపారు. హై స్కూల్ స్కూల్స్ లో పదవ తరగతి విద్యార్థుల పైనే ఎక్కువ శ్రద్ధ పెడుతున్నారని, 6 నుంచి 9వ తరగతి విద్యార్థుల కు పాఠ్యాంశాల బోధన బేసిక్స్ నుంచి నేర్పడం చాలా అవసరమని అన్నారు. ప్రతి సబ్జెక్టు పిల్లలకు సులభంగా అర్థం అయ్యేలా బోధన ఉండాలని, బోధన విధానాలలో రావాల్సిన మార్పుల పై సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 80 శాతం పిల్లలకు పాఠ్యాంశాల పై కనీస పరిజ్ఞానం ఉండాలని అన్నారు. సబ్జెక్టు ఫోరం కాంప్లెక్స్ పరిధిలో ఏర్పాటు చేసి పాఠ్యాంశాలను మెరుగ్గా బోధించేందుకు పాటించాల్సిన పద్ధతుల గురించి చర్చించాలని, జిల్లా యంత్రాంగం తరుపున అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని, ఉపాధ్యాయులు ప్రతి పాఠ్యాంశం కు సంబంధించి టి.ఎల్.ఎం తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పల్లెల ప్రగతి కోసమే పనుల జాతర,ఎంపీడీఓ శంకర్.!

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు22// మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం పల్లెలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర కార్యక్రమాన్ని స్వీకారం చుట్టిందని హత్నూర ఎంపీడీఓ శంకర్ వెల్లడించారు. శుక్రవారం మండల కేంద్రమైన హత్నూర గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పల్లెలు అభివృద్ధి చెందేలా నూతన గ్రామపంచాయతీ భవనాలు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు భూసంరక్షణ,పర్యావరణ పరిరక్షణ,వ్యవసాయ క్షేత్రానికి వెళ్లే రహదారులు కలవట్లు,క్యాటలిన్ షెడ్డులు, బర్రెల షెడ్డులు గోర్లమేకల షెడ్డులు డ్రైనేజ్ మోరీలు అంగన్వాడి భవనాలు కోళ్ల ఫారాలు ఈతచెట్ల పెంపకం వంటి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని గ్రామస్తులకు వివరించారు. ప్రజలందరూ ఈపథకాలను వినియోగించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో. ఈసీ ప్రతాప్ రెడ్డి గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ కరోబార్ సాబేర్ ఫీల్డ్ అసిస్టెంట్ సార రవి సిబ్బంది సప్న పారిశుద్ధ కార్మికులు. నాయకులు నల్లోల్ల పెంటయ్య పేంటేష్ బొందిలి శంకర్ యాదగిరి మధుసూదన్ గౌడ్ చెక్క రవీందర్ గౌడ్ వల్లిగారి బిక్షపతి వల్లిగారి సాయికుమార్ రామే రాములు ఉష్ణగళ్ళ బాలకృష్ణ శారుల్లా అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుని దర్జాగా కబ్జా చేసిన పట్టించుకోని అధికారులు

కూల్చేది నేనే నిలబెట్టేది నేనే మేడిపల్లి రెవెన్యూ అధికారి కుమార్మేడ్చల్ జిల్లా బోడుప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్ 12వ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ భూమిలో ఆనాటి లే అవుట్ ప్రకారంగా రోడ్డు ఇప్పుడు దర్జాగా కబ్జా చేసి దళారులకు అమ్మి రోడ్డును అక్రమంగా నిర్మాణం చేస్తున్న దళారులపై రెవెన్యూ అధికారులు మున్సిపల్ అధికారులు ఈ అక్రమ నిర్మాణం పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారు. మేడిపల్లి రెవిన్యూ కార్యాలయంలో ఒక అధికారి నన్ను కలిసిన తర్వాత ఎమ్మార్వో ని కలవండి నాతో మాట్లాడి తే ఎమ్మార్వో తో మాట్లాడినట్లే, నాకు చెప్తే ఎమ్మార్వో కు చెప్పినట్లే, కూల్చేది నేనే నిలబెట్టేది నేనే, అని అక్రమంగా నిర్మించుకునే భూకబ్జా దారులు నుండి లక్షల్లో వసూలు చేస్తున్నాడని సమాచారం...? కొంతమంది కాలనీ ప్రజలు మేడిపల్లి తాహసిల్దార్ కి ఫిర్యాదు చేసిన తూతూ మంత్రంగా కూల్చివేసి కొద్ది రోజులు ఆగి మళ్లీ నిర్మాణం చేస్తున్న అధికారులు ఇటువైపు చూడకపోవడంతో అధికారులకు కబ్జాదారి నుండి ముడుపులు ఇచ్చినట్టుగా కాలనీ ప్రజలు అనుకుంటున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. అధికారులకు ముడుపులు ఇస్తే కూల్చివేసిన ఇల్లుని నిర్మించుకోవచ్చున్నే విధానంగ రోడ్డు అయినా పార్కు అయిన దర్జాగా కబ్జా చేసి నిర్మించుకోండి, అని చెప్పకనే చెబుతున్నట్లు కనబడుతుంది.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ దేయమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డిఅన్నారు శుక్రవారం మండలంలోని కొప్పోలు గ్రామంలో రూ 12 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అంగన్వాడి కేంద్రం 2 భవనాన్ని శంకుస్థాపన చేశారు పేదల సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్ మండల పార్టీ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య యాదవ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి నరసింహారావు బోమ్ము శ్రీనివాస్ యాదవ్ అయితే గోని శంకర్ గౌడ్ తిరుగుడు లింగారెడ్డి వెంకటేశం గౌడ్ పరమేష్ గౌడ్ శ్రీరాములు రమేష్ గౌడ్ ఐసిడిఎస్ సూపర్వైజర్ సువర్ణ పంచాయతీ కార్యదర్శి గుండెగోని సతీష్ పి ఆర్ ఏ ఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# ఆగస్టు 31లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలి... జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ బి.వినోద్ కుమార్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఆగస్టు 31, 2025 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువుల కై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ బి.వినోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు (ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన/చివరి సంవత్సరం చదువుతున్న) వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని,అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, జర్మనీ జపాన్, సింగపూర్, సౌత్ కొరియా, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.అభ్యర్థి పీజీ చదివేందుకు గ్రాడ్యుయేషన్ లో 60% కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని , టోఫెల్ జి.ఆర్.ఈ. జి మ్యాట్ లలో అర్హత కలిగి ఉండడంతో పాటు పాస్ పోర్ట్ కలిగి ఉండి విదేశీ విద్యాలయంలో ప్రవేశం పొంది ఉండాలని తెలిపారు . ఆసక్తి గల పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు %ట్రీజూం:ៗ/వశ్రీఖఅస్త్రుఖువజూఖంంఎఎస్త్రశీజ.ఱఅ% ద్వారా ఆగస్టు 31 లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఉప సంచాలకులు ఎస్సీ అభివృద్ధి శాఖ , బి.వినోద్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.




# గుర్రంపోడులో మార్వాడి గో బ్యాక్ బంద్ కార్యక్రమం.

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడుఓయూ జేఏసీ విద్యార్థుల పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మార్వాడీ గో బ్యాక్ బంద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుర్రంపోడు మండల కేంద్రంలోని ఎలక్ట్రికల్, మొబైల్, హార్డ్వేర్, గోల్డ్ స్మిత్ వ్యాపారులు మార్వాడి గో బ్యాక్ బంద్ కార్యక్రమాన్ని నిర్వహించి మార్వాడి గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎలక్ట్రికల్, మొబైల్, గోల్డ్ స్మిత్ షాపులలో మార్వాడీలు నాసిరకం వస్తువులు అమ్ముతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, స్థానిక వ్యాపారులు వ్యాపారంలో చాలా నష్టపోతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో దుకాణాల వ్యాపారులు మోపూరి ఆచారి,వద్దిరెడ్డి సత్యం రెడ్డి, బొడ్డుపల్లి జగదీష్,పులకరం కృష్ణ, వడ్డేగోని మల్లేష్ గౌడ్,శ్రీకాంత్ చారి,శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద విద్యుత్ భద్రతా చర్యలు పాటించాలి విద్యుత్ ఏఈ శ్రీకాంత్ రెడ్డి



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడ్గణేష్ మండపాల వద్ద విద్యుత్ భద్రతా చర్యలు పాటించాలని విద్యుత్ ఏఈ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండపాల వద్ద విద్యుత్ వినియోగానికి తగ్గట్టుగా నాణ్యమైన విద్యుత్ వైర్లను ఉపయోగించాలని, అతుకులు కలిగిన వైర్లను, పాత వైర్లను వాడ వద్దని ఆయన అన్నారు.మండపాల వద్ద విద్యుత్ సమస్యలు ఏర్పడితే అధికారులకు తెలియజేయాలని అన్నారు.ఎల్టీ, హెచ్టి విద్యుత్ లైన్ల కింద మండపాలను ఏర్పాటు చేయవద్దని, అత్యవసర సమయాల్లో 1912 నెంబర్ ఫ్యూస్ ఆఫ్ కాల్ కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు.నిమజ్జన సమయంలో విద్యుత్ అధికారులకు ముందస్తు సమాచారం అందించి అధికారులకు సహకరించాలని అన్నారు.



# రాష్ట్ర స్థాయి ల్యాబ్ టెక్నీషియన్ అవార్డు అందుకున్న మహమ్మద్ సుజావుద్దీన్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన మహమ్మద్ సుజావుద్దీన్ (టిబి యూనిట్, పెద్దపల్లి) మెరుగైన సేవలకు గాను రాష్ట్ర స్థాయిలో అరుదైన ల్యాబ్ టెక్నీషియన్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును వికారాబాద్‌లోని అనంతగిరి హరిత రిసార్టులో జరిగిన తెలంగాణ మూడవ క్షయ%-%చాతి వ్యాధుల సమావేశంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్, టిబి జేడీ రాజేశం ప్రధాన అతిథులుగా హాజరై అందజేశారు. జిల్లా ప్రధాన వైద్యశాల డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ కె. శ్రీధర్ ఈ సందర్భంగా సుజావుద్దీన్‌ను అభినందిస్తూ సేవాభావంతో పనిచేసిన వ్యక్తికి రావలసిన గుర్తింపు ఇది. జిల్లా గర్వించదగ్గ ఘనత అన్నారు.జిల్లా వైద్యశాల వైద్యులు, సిబ్బంది, సహచర మిత్రులు సుజావుద్దీన్ రాష్ట్రస్థాయి అవార్డు అందుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ. డాక్టర్ విజయ్ కుమార్, టీ.ఎన్.జీ.ఓ. మెడికల్ ఫోరం అధ్యక్షులు వి. శ్రీనివాస్ గౌడ్, టిబి యూనిట్ సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ. తిరుపతి, స్టాఫ్ సంపత్, జినాథ్ సాబ్రీ, అమృత, సురేష్ నాయక్, టి హబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# జెడ్పిహెచ్ఎస్ చౌడాపూర్ పాఠశాల జిహెచ్ఎం గా రామకృష్ణ

ప్రజాగొంతుక,చౌడాపూర్:శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడపూర్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణ ఎస్ ఎ(మాథ్స్).ఈ సందర్భంగా మండల విద్యాధికారి రామచందర్ జిహెచ్ఎం గా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణను ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం జరిగింది.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడానికి కృషి చేస్తానని అన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు



ప్రజాగొంతుక,చౌడాపూర్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని ప్రతి ఒక్క పేద వాడికి ఇల్లు నిర్మించాలి అనే తపనతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో భాగంగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం చౌడాపూర్ గ్రామంలో లబ్ధిదారు అయినా బోయిని లక్ష్మమ్మ కి ఇందిరమ్మ ఇంటి ప్రొసిడింగ్ అందజేసి,ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా బోయిని లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్,గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజిరెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షులు గోపాల్,తొంబ చెనయ్య,యాదయ్య, రాములు,బొర్రా రమేష్,జంగయ్య, బాలరాజ్,అంజి,శ్రీను,విట్టలయ్య,నర్సింలు మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంజులై నెల నేరా సమీక్షలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గతం లో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తు లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం జరిగింది ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,, కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్ధతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలి. గతం లో నమోదైన పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించి వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని తెలిపారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ చేస్తే నేరాల నియంత్రణ, ప్రజల తో మంచి సత్సంబంధాలు పెరుగుతాయి. ప్రాపర్టీ కేసులలో రికవరీ శాతం పెరగాలి. ఎవరైతే మరల మరల దొంగతనాలకు పాల్పడడం, నకిలీ విత్తనాలు అక్రమ రవాణా, సరఫరా, రాబరీ, డెకైట్, గంజాయి ఇతర నేరాలకు పాల్పడిన వారిపై "గ్యాంగ్ ఫైల్స్" ఓపెన్ చేయాలి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘన కాంటాక్ట్, నాన్ కాంటాక్ట్ చాలన్స్ విధించాలని సూచించారు. ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ అనేది ఒక పెద్ద సమస్య. సైబర్ క్రైమ్స్ పై శ్రద్ద పెట్టాలి. ప్రజలు అవగాహన పరుస్తూ పోలీస్ అధికారులు సైబర్ క్రైమ్స్ పై అవగాహన ఉండి నేరాల నివారణకు, దర్యాప్తు కు సిద్ధంగా ఉండాలి.

చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని గంజాయి నియంత్రణ కు ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేయాలి. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా, సేవించడంపై నిఘా, నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిందితులను పట్టుకొని కేసులు నమోదు చేసి జైలు కి పంపాలి. అదేవిదంగా చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికరులను ఆదేశించారు. విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో ముందుగానే సమావేశాలు ఏర్పాటు చేయాలని, ఎక్కడా శాంతిభద్రతల సమస్య తలెత్తనివ్వొద్దన్నారు. మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదని, ప్రతి మండప నిర్వాహకుల వివరాలు తీసుకోవాలన్నారు. మండపం వద్ద తప్పనిసరిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేయాలని, కీలక ప్రదేశాల్లో పికెట్లు ఏర్పాట్లు చేయాలన్నారు

# యూరియా నిల్వలు పరిశీలించిన ఏవో





ప్రజాగొంతుక (పాపన్నపేట,ఆగస్ట్ 22)అన్నదాతలకు సరిపడ యూరియా ఉందని పాపన్నపేట మండల వ్యవసాయ శాఖ అధికారి నాగమాధురి పేర్కొన్నారు. శుక్రవారం చీకోడ్ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం కేంద్రంలోని యూరియా నిల్వలను తహశీల్దార్ సతీష్ కుమార్‌తో కలిసి ఆమె పరిశీలించారు. నానో యూరియా వాడకం గూర్చి రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఏవో వివరించారు. కార్యక్రమంలో ఏఈవోలు నాగరాజు, అభిలాష్, జనార్దన్, రజిత ఉన్నారు.

# రెచ్చిపోతున్న వీధి కుక్కలు పట్టించు కోవాలన్న ప్రజలు

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 22 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లా పలు గ్రామాలల్లో వీధి కుక్కల బెడద రోజు రోజుకు అధికంగా పెరిగిందని, పిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో తిరిగే వారిపై కుక్కలు గుంపుగా దాడి చేస్తున్నాయని,వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకూ బాధితులు పెరుగుతున్నారనీ బైక్ పైన ఏదో పనిపై వెళ్తున్నప్పుడుఒక్కసారిగా అరుస్తూ కుక్కలు వెంట పడుతుంటాయి.అందులో రాత్రిపూట బైక్ పై ప్రయాణిస్తున్నప్పుడు కుక్కలువెంబడిస్తుంటాయి. ఇలాంటిపరిస్థితిలో బైక్ మరింత వేగంగా నడిపి ప్రమాదాలకుగురైన సంఘటనలు కూడా చాలానే ఉన్నాయి. చికెన్, మటన్ దుకాణాల వద్ద వీటి బెడద అధికంగా ఉంటయని క్షణక్షణం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని తిరుగుతున్నామనిఇప్పటికే జిల్లాలో చాలామంది కుక్కకాటుకు గురయ్యారని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలయజేశారు ముఖ్యంగా పిల్లలపై తరచుగా దాడులు చేస్తునయని ఇకనైనా అధికారులు పట్టించుకోవలని ప్రజలు తెలయజేస్తున్నారు



# మల్యాల మండలంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజా గొంతుక /మల్యాల ఆగస్టుమల్యాల మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గొర్రెగుండం గ్రామంలో గ్రామపంచాయతీ భవనము,మరియు రాంపూర్ గ్రామంలో పల్లె దవాఖాన మరియు నూకపల్లి గ్రామంలో అంగన్వాడి స్కూల్ బిల్డింగు ప్రారంభోత్సవం చేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అదేవిధంగా పలు గ్రామాలలో వివిధ కారణాల చేత ఇటీవల మరణించిన వారుగొర్రె గుండం గ్రామానికి చెందిన అంజయ్య, ఓబులపూర్ గ్రామానికి చెందిన కుసుమ ఉదయ్ కిరణ్, రాంపూర్ గ్రామానికి చెందిన పారాకొండ రమేష్, జింకరాజం బాధిత కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనంద్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి ,వెలమ లక్ష్మారెడ్డి, దారం ఆదిరెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, ముత్యాల రామలింగారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, నల్ల తిరుపతిరెడ్డి, ఎడ్ల లక్ష్మణ్, శేఖర్ గౌడ్, మద్రి లక్ష్మణ్, కనకట్ల జలంధర్, మిలిటరీ శీను ,నేరెళ్ల సతీష్ రెడ్డి ,కంచర్ల లక్ష్మణాచారి, మారంపల్లి గంగాధర్ , సురేష్ , కటకం వినయ్, వెంకటేష్, ఎండి ఇమామ్, నరేష్, శరత్, మైపాల్ రావు, హనుమంతు , కంటే అరుణ్, తిరుపతి, స్వామి రెడ్డి, అనిల్, బండి రవి, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.